ఏప్రిల్ - 2025

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | కె.ఇ. రాజేంద్ర | 02 |
| జప్నత్వనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 05 |
| నీధనము దేవునికి... | హన్నాకృప డెస్క్ | 07 |
| నేను తోపుని | కె.ఇ. రాజేంద్ర | 08 |
| మధ్యకాలము | హన్నాకృప డెస్క్ | 9 |
| షేక్ జాని (జాన్సన్) | సాక్ష్యము | 10 |
| నీ సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 13 |
| క్రొత్తకోణాలు | అద్దంకి జాన్‌వెస్లీ | 14 |
| జీవాహారము నేనే | డా॥ సుష్మ, నెల్లూరు | 17 |
| తగ్గించుకుంటే... | కె.ఇ.రాజేంద్ర | 18 |
| భవిష్యత్ గురించి... | హన్నాకృప డెస్క్ | 19 |
| నా కుటుంబము | స్త్రీల కొరకు | 20 |
| నీవు విత్తినదే కోస్తావు | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ పదవినోదం-04 | | 24 |



**సంపాదకులు :**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**
B.A.,B.L.,



**చందా వివరాలు :**

**సంవత్సర చందా రూ. 350/-**
పోషక చందా రూ. 1500/-
జీవితచందా రూ. 5000/-



**చిరునామా :**

ఎడిటర్, హన్నాకృప
పోస్ట్‌బాక్స్ నెం.51, క్లౌపేట, 6వలైను
ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా
సెల్ : 9440217726



**బ్యాంకు అకౌంటు వివరాలు :**

A/c Name: **K. Emmanial Rajendra**
A/c No.: **10957294340**
Bank: SBI Main Branch, Ongole
IFSC Code : SBIN0000890





| సీరియల్ నంబరు | |
|---|---|

# సంపాదకీయం.... నీ జీవితానికి విలువ ఏంటి?

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

ఈ విశ్వము అనంతం. అందులో కోటానుకోట్ల నక్షత్రాలు, గ్రహాలు ఉన్నాయి. విశ్వములో ఉన్న భూమి మీద సముద్రాలు, కొండలు, లోయలు, అడవులు, మంచుకొండలు, అగ్ని పర్వతాలు, పక్షులు, జంతువులు, చేపలు, చెట్లు ఉన్నాయి. వీటన్నిటిని దేవుడు కేవలం మనిషి కోసమే చేశాడు. దేవుని శక్తి ముందు మనిషికి విలువ ఇవ్వడానికి దేవునికి ఎలాంటి కారణం లేదు. కేవలం తన ప్రేమనుబట్టి, కృపనుబట్టి, జాలినిబట్టి మాత్రమే దేవుడు మనిషికి ఎంతో విలువ ఇస్తున్నాడు. ఎంత విలువ ఇస్తున్నాడంటే యెహోషువ 10:12-14 వరకు చూచినట్లయితే ఒక మనిషి మొరనుబట్టి భూమిని ఒక రోజంతా తిరగనివ్వకుండా చేశాడు. దేవుడు మనిషికి ఎంత విలువ ఇచ్చాడో బైబిల్లో వ్రాయబడిన ఈ వాక్యాన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది. వాస్తవానికి ఈ భూమి మీద మనిషి స్థితి ఏంటి? బైబిలు ప్రకారం చూస్తే మనిషి యొక్క స్థితి ఈ విధంగా వర్ణింపబడింది. *"సర్వశరీరులు గడ్డిని పోలినవారు" (1పేతురు 1:24), "మనుష్యుడు ఏపాటివాడు? అతని ఘనపరచనేల? అతని మీద నీవు మనస్సు నిలుపనేల?" (యోబు 7:17).* ఇదీ భూమి మీద మనిషి యొక్క పరిస్థితి. అయితే మనిషి తన స్థితి ఏంటో తెలుసుకోలేక, ఈ గడ్డివంటి, నీడవంటి, ఆవిరివంటి జీవితానికి అత్యున్నతస్థానం కల్పించుకొని దేవుని కృపలేనిదే తనకు బ్రతుకులేదు అని గ్రహించకుండా, చివరికి దేవుడే లేడు అన్న స్థితికి దిగజారిపోయాడు. ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణంలో దేవుడు ఎన్నో అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు చేసినప్పటికీ దేవుని శక్తిని గుర్తించకుండా ఆయనను అనేకమార్లు శోధించారు, సణుగుకున్నారు, గొణుగుకున్నారు. వారందరినీ ఒక్క క్షణంలో చంపేయ్యాలన్నంత కోపం వచ్చేలా దేవున్ని విసికించారు. అయితే ప్రతిసారి మోషే అడ్డుపడి వారిని రక్షించాడు. అప్పుడే కాదు ఇప్పుడు కూడా మనుష్యులు అలానే ఉన్నారు. నేటి దినములలో మనుష్యులు దేవునికి వ్యతిరేకంగా, దేవుడంటే లెక్క లేకుండా జీవించే విధానం దేవునికి కోపం పుట్టించేదిగా ఉన్నప్పటికీ ఈ భూమిని నాశనం చేయకుండా ఉండటానికి కారణం యేసుప్రభువే. మన పాపముల కోసం ఆయన సిలువలో కార్చిన రక్తం వృధా కాకూడదని, మనం మారాలని ఆయన మధ్యవర్తిగా ఉండి మన తరపున తండ్రి దగ్గర వేడుకుంటున్నాడు. మనం నాశనం కాకుండా యేసుప్రభువు అడ్డుపడుతున్నాడు కాబట్టే మన ఆటలు ఇంకా సాగుతున్నాయే తప్ప, దేవుని దగ్గర మనకెలాంటి విలువ లేదు. *"నీడవలె తమ దినములన్నియు గడుపుకొను మనుష్యుల బ్రదుకునందు ఏది వారికి క్షేమకరమైనదో యెవరికి తెలియును? వారు పోయిన తరువాత ఏమి సంభవించునో వారితో ఎవరు చెప్పగలరు?" (ప్రసంగి 6:12).* నీడవలె జీవించే మనిషిని దేవుడు ప్రేమిస్తున్నాడంటే అందులో మనిషి గొప్పతనమేమి లేదు. అది కేవలం దేవుని కృప మాత్రమే. ఆయన కృపతో జీవిస్తున్న మనిషి ఈ భూమి మీద బ్రతకడానికి పడే పాట్లకు ఎవరు కారణం? తనకు జరిగే కీడుకి, అనర్థాలకి ఎవరు కారణం? ఖచ్చితంగా ఎవరికి వారే కారణం. నీవు దేవుడిని నమ్మితేనే నీ జీవితానికి విలువ వుంటుంది. మరి నీవు దేవుడిని నమ్ముతున్నావా?

**- కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర, ఎడిటర్**

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**
**A/c No. 10957294340**

సీరియల్

# జప్నత్పనేహు

**(యోసేపు జీవిత చరిత్ర)**

**- కొడవటికంటి**

ఆ మధ్యాహ్నం తన తండ్రి ఇంటికి వస్తూనే సంతోషంతో తన తల్లితో మాట్లాడుతున్న మాటలు తన గదిలో నుంచి విన్నది. యోసేపును ఫరో సమక్షంలోకి పిలిపించటం, అతను కలభావం చెప్పటం, అతన్ని ఫరో ఐగుప్తు మీద రాజుగా ఏర్పాటు చేయటం విన్నది. తన గుండె పగిలిపోకుండా ఇంతకాలం బిగించిన ఇనుప తీగెలు తుప్పుపట్టి ఇప్పుడు తన హృదయానికి గుచ్చుకొని పోతున్నట్లుగా అనిపించింది. ఒక్కసారి రాజు దుస్తుల్లో యోసేపును చూస్తే, ఎంత అందంగా ఉంటాడో అనుకుంది. తన ముఖం ఇప్పుడు ఎలా ఉందో అద్దంలో చూసుకోవాలి అని గబుక్కున లేవబోయింది. కానీ నీరసం, శక్తిహీనత, లేవలేక పోయింది. తనకు తెలియకుండానే తన నోట్లోంచి శబ్దం వచ్చింది. ఆ శబ్దానికి తన తల్లిదండ్రులు పరిగెత్తు కుంటూ వచ్చారు. ఆతృతగా, ఆవేదనగా లేవటానికి ప్రయత్ని స్తున్న తనవైపు చూసి ఆశ్చర్యపోయారు. ఇంతకాలానికి కుమార్తెకు మంచం మీద నుండి తనంతట తాను లేవాలనిపించినందుకు కుమార్తె కళ్ళలోని ఆ దీనత్వం చూసి తల్లిడిల్లిపోయారు.

"ఏం కావాలమ్మా?" అని ప్రక్కన చేరి తలను నిమురు తున్న తండ్రిని చూసి ఆయన గుండెలో తలదాచుకుని నవ్వుకుంది. తలిదండ్రులకు అర్థం కాలేదు. కళ్ళు మెరు స్తుంటే తలపైకెత్తి తండ్రివైపు చూసింది. తండ్రి ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"చెప్పమ్మా" అనునయిస్తూ అడిగాడు.

"యో.. సే..పు రాజయ్యాడా?" ఒక్కొక్క అక్షరం విడదీసినట్లు నీరసంగా చిన్నగా అడిగింది.

ఒక్కసారిగా అదిరిపోయాడు. ఇంతకాలానికి... రహస్యం ఇదా...! తన కుమార్తె దుఃఖస్థితికి, ఈ వైరాగ్య కాలానికి యోసేపు కారకుడా? అసలు యోసేపుకు అమ్మాయి తెలుసా? తెలిసినా అమ్మాయి గుర్తుంటుందా? అసలు అమ్మాయికి యోసేపు విషయంలో ఎలాంటి అభిప్రాయం ఉంది? అన్నీ యాజకుని హృదయంలో పరుగెదుతున్నాయి. అయినా ఇంత కాలానికి, అస్వస్థ స్థితికి, కారణం తెలిసింది. అనారోగ్యానికి కారణం తెలిస్తే, ఇక మందు తయారుచేయటం తేలికే. ఇంతవరకు మూలం తెలియదు ఇప్పుడు తెలిసింది. తన కుమార్తె, ఐగుప్తు, ప్రక్కప్రక్కన వుంటే, ఆసెనతే తనకెక్కువ. ఈ బిడ్డ పుట్టిన రోజున ఫరో ఈ దేశానికి రాజయ్యాడు. తను ఈ ఓను దేవాలయానికి యాజకుడయ్యాడు. తన కుమార్తె మంచ మెక్కితే ఈ రెండు సంవత్సరాలు పంటలు పండలేదు.

యోసేపు ఇప్పుడు రాజయ్యాడు. కాదు దేశప్రధాని అయ్యాడు. దేశానికి ప్రధానమంత్రి ఉన్నాడు. రాజు ఉన్నాడు. మరి యోసేపు ఎవరు? 'సింహాసనం విషయంలో మాత్రమే నేను నీకంటే పెద్దవాడనై ఉంటాను' అని ఫరో అన్నాడు. సింహాసనము లేని ఈ రాజు ఎవరు? ఐగుప్తును ఏలిన వారందరూ ఫరోలే! ఫరో కాకుండానే ఐగుప్తును ఏలబోతున్నాడు. ఇంత ఉన్నతమైన వ్యక్తి చెరసాలలో నుండి తీసుకొని రాబడ్డాడు. ఏ దేశంలోనైనా, రాజ్యంలోనైనా, ప్రపంచంలో ఎక్కడైనా రాజులు చెరసాలలోకి వెళితే అక్కడే చనిపోయి మరువబడ్డారు. కానీ చెరసాలలో మరువబడి, చనిపోయిన వానిగా భావించబడే రాజఖైదీల చెర నుండి, నేల లోపలి నుండి, తీసుకొని రాబడిన ఈ యువకుడు ప్రపంచంలోకెల్లా గొప్ప రాజ్యానికి ఏలిక అవటానికి ఏ శక్తి కారణం? తను నిత్యనైవేద్యం చేసే ఓను కంటే శక్తిమంతుడా? తను రెండు సంవత్సరాలుగా ప్రార్థించని, పూజించని దేవుడు లేదు. తన కుమార్తె అస్వస్థురాలైనప్పటి

నుండి ఆమె ముఖంలో ఈ మాత్రం వెలుగు, సంతోషం తేలేని ఈ దేవుళ్ళ కంటే యోసేపు గొప్పవాడా? అతని దేవుడు గొప్పవాడా?

''నాన్నా!'' అంది. కళ్ళలో అవే కాంతులు విరాజిల్లుతున్నాయి. “నా... న్నా... యోసేపు దేవుడు యోసేపు రాజు అవటానికి ఒప్పుకున్నాడా?” అని

అదేంటి! దేవుడు వచ్చి మాట్లాడుతాడా? అని అనుకున్నాడు.

“అదేంటమ్మా?” అన్నాడు అనునయంగా.

“యోసేపు, అతని దేవుని సెలవు లేనిదే ఏమి చెయ్యడు. తన చేతినైనను ఎత్తడు” అంది ఆసెనతు. యాజకుడు ఆలోచిస్తున్నాడు. ఇదేమిటి? మానవులతో మాట్లాడే దేవుడు కూడా ఉంటాడా? ఐగుప్తులో అటువంటి దేవుడు లేడే. మనం మాట్లాడేటప్పుడు దేవుడు వింటాడో లేదో కూడా తెలియదే. అందుకే ఉదయాన్నే ఆ దేవున్ని తను నిద్ర లేపుతుంటాడు. లేచాడు అనుకొని, స్తోత్రం చేస్తుంటాడు. కాని హెబ్రీయుల దేవుడు ఆరాధించటానికి రూపమైనా లేనివాడు. తన ఆరాధికులతో అంత సాంగత్యం కలిగి ఉంటాడా? ఇది నిజమా?

“అమ్మా! కలభావం చెప్పమని ఫరో అడిగినప్పుడు, యోసేపు ఫరో యెదుట నిలబడి ‘అది నా వలన కాదు. దేవుడే ఫరోకు క్షేమకరమైన ఉత్తరమిచ్చును’ అని అన్నాడు. దేవుడే అని అతను అన్నప్పుడు నేను ఓను కాని, ఏపిప్ కాని అనుకున్నాను. అయినా కలభావం కొంచెంమైనా అనుమానించ తగని విధంగా విడమర్చి చెప్పాడు. కాబట్టి అతని దేవుడు ఒప్పుకొని, కాదు దేవుడే, యోసేపు విషయంలో శ్రద్ధ వహించి ఫరోకి కల వచ్చేటట్లు చేసి, దానిభావం తెలుపగల శక్తి యోసేపుకు ఇచ్చి, అతనిని ఈ దేశ ఏలికగా చేశాడు. దీనిలో అనుమానం లేదు. ఈరోజు సాయంకాలం యోసేపు పట్టాభిషేకం కొరకు ఓను వద్దకు వస్తాడు” అంటూ కుమార్తె కళ్ళల్లోకి చూసాడు. అదేమిటి అమ్మాయి లేస్తుంది అనుకున్నాడు. ఆసెనతు మంచం దిగుతుంది. తనంతట తానే ఒంటరిగా తల్లి సహాయం లేకుండానే. తల్లి పరుగున వచ్చి పట్టుకోబోయింది. పోతీఫెర కళ్ళతో ఆమెని వారించాడు. ఇప్పుడు తన కుమార్తె లేచి నడుస్తుంది ఆమెలోని శక్తితో కాదు. ఆమెను క్రొత్తగా ఆవహించిన శక్తి యోసేపు పేరు మాత్రమే ఆమెలో ఇంత నూతన ఉత్సాహాన్ని తెప్పించింది. అతని ముఖం చూస్తే నాబిడ్డ పూర్తిగా బాగైపోతుంది. కానీ ఇప్పుడు యోసేపు ఐగుప్తు ఏలిక. ఒక్కసారి ముఖం చూసిన ఆసెనతు, తర్వాత అతని ముఖం దూరమైతే చనిపోదా? ఈ కొద్ది నిమిషాలలో జరిగిన ఈ మార్పు తన మస్తిష్కం మీద విపరీతంగా దెబ్బతీసింది. సంతోషం, దుఃఖం కలసి తన హృదయాన్ని పిండేస్తున్నాయి. తనకి ఈ నాలుగు రోజులు అనేకమైన బాధ్యతలు ఉన్నాయి. తన క్రింద అనేకులైన యాజకులు ఉన్నారు. **(సశేషం)**


**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా**
**పత్రిక చందా పంపించాలంటే**
**ఈ క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

సీరియల్

# నా చిత్తానుసారుడు

30

(దావీదు జీవిత చరిత్ర)

– కొడవటికంటి

"నేను ఈ దండును తరిమిన యెడల దాని కలిసి కొందునా?" అని అడిగాడు. కొంచెంసేపు నిశ్శబ్దం. ఎవరూ కదలలేదు.

"తరుము, నిశ్చయముగా నీవు వారిని కలుసుకొని తప్పక నీ వారినందరిని దక్కించుకొందువు" అన్న జవాబు వచ్చింది. దావీదు చుట్టుప్రక్కల ఉన్నవారు భయంగా దావీదు వైపు చూస్తున్నారు.

దావీదు లేచి యాషాబానును, రద్దయిని పిలిచి అందరిని ఆయుధాలు ధరించుకోమని చెప్పాడు. ఏలియాబు, అబీషై, యోవాబు మరికొందరు ముఖ్యులను దగ్గరకి పిలిచాడు.

"దేవుడైన యెహోవా వాక్కు విన్నారు కదా! ఇప్పుడు ఆ దండు వారిని ఏ ప్రక్కనుండి వెంటాడాలి" అన్నాడు దావీదు.

"మనము ఉత్తరం నుండి వచ్చాము. తూర్పు వైపున యూదా దేశంలోకి ఆ దండువారు వెళ్ళరు. దక్షిణం వైపు వెళ్ళియుందురా?" అన్నాడు.

అరగంటలో అందరూ గుఱ్ఱాల మీద కూర్చున్నారు.

దావీదు, ఏలీయాబు, అబీషై, యోవాబు, అబీనాదాబు, షమ్మా ఒక్కొక్కరు వందమందిని తీసుకొని, ఒక గుంపుకు మరొక గుంపుకు అరమైలు ఎడమ వుండి షూరు అరణ్యం మొదలు బెయేర్షెబా వరకు వ్యాపించి దక్షిణంగా బయలు దేరారు. మధ్యాహ్నం సూర్యుడు నడినెత్తికి వచ్చేటప్పటికి బెసోరు వాగు అడ్డము వచ్చింది. అందువలన ఏరుదాటే స్థలం వద్ద అందరూ కలుసుకొని గుఱ్ఱాలు వాగులో నడుస్తూ గుఱ్ఱాలను నడిపిస్తూ దాటవలసి వచ్చింది. తన అనుచరులలో చాలామంది బాగా అలసిపోయి వాగు దాటలేక పోయారు. వారిని అక్కడనే ఉండమని చెప్పి మిగిలిన నాలుగు వందలమందితో వాగు దాటి అందరు కలసి నైరుతి దిక్కుగా ప్రయాణం మొదలుపెట్టారు. అలా ఒక మైలు వెళ్ళేటప్పటికి దూరంలో చిన్న చెట్ల పొదలో ఒక మూటలాగ కనిపించింది. ఒక అనుచరుడు గుఱ్ఱం మీద అక్కడికి వెళ్ళి సంజ్ఞలు చేశాడు. మరి ముగ్గురు అనుచరులు వెళ్ళి మూటలా పడివున్న ఒక మనిషిని గుఱ్ఱం మీద పరుండబెట్టి దావీదు దగ్గరికి తీసుకొని వచ్చారు. వాడు మాట పలుకు లేక మగతగా ఉన్నాడు. వాడిని పరుండబెట్టి నోట్లో కొంచెం కొంచెం ద్రాక్షారసం పోస్తే పది నిమిషాల తర్వాత తెప్పరిల్లాడు.

నెతనేలు వాని ప్రక్కనే కూర్చుని "నువ్వు ఎవరివి?" అన్నాడు.

వాడు కూర్చున్నాడు కాని మాట్లాడలేకపోతున్నాడు.

"వానికి భోజనము పెట్టండి" అన్నాడు దావీదు.

వాడికి రెండు రొట్టెలు, అంజూరపు పండ్లతో చేసిన ఒక బద్దను ఇస్తే తిన్నాడు. తర్వాత రెండు ద్రాక్షాగెలలు తిన్నాడు.

"నేటికి మూడు రాత్రింబవళ్ళు అన్నపానములు లేవు" అన్నాడు కృతజ్ఞతతో.

"నీవు ఏ దేశపువాడవు? ఎక్కడ నుండి వచ్చితివి?" అన్నాడు దావీదు.

"నేను ఐగుప్తీయుడనై పుట్టి, అమాలేకీయుడైన ఒకనికి దాసుడనైతిని" అని కొంచెంగాలి పీల్చుకున్నట్లుగా ఆగి...

"మూడు దినముల క్రిందట నేను జబ్బునపడగా నా యజమానుడు నన్ను విడిచి పెట్టి పోయెను" అన్నాడు.

"మీరు ఎక్కడ నుండి బయలుదేరారు" అన్నాడు దావీదు.

"మేము దండెత్తి కెరేతీయుల దక్షిణ దేశమునకును, యూదా దేశమునకును, కాలేబు దక్షిణ దేశమునకును వచ్చి వాటిని దోచుకొని సిక్లగును కాల్చివేసితిమి" అన్నాడు ఆయాసపడుతు.

దావీదు ముఖము ప్రకాశించింది. అనుచరులందరూ ఆత్రంగా చూస్తున్నారు. ఎవరూ ఏమి అడగలేదు.

"ఆ దండును కలుసుకొనుటకై నీవు నాకు దారి చూపుదువా?" అన్నాడు దావీదు.

వాడు దావీదు ముఖంలోనికి సూటిగా చూస్తూ కొంచెం బలంగా "నేను నిన్ను చంపననియు, నీ యజమాని వశము చేయననియు నీవు నాకు ప్రమాణం చేసిన యెడల ఆ దండును కలసికొనుటకు నీకు దోవచూపుదును" అన్నాడు తన కుడిచెయ్యి చాపి. దావీదు తన చెయ్యి వాని చేతిలో వేశాడు. వానిని ఒక గుర్రం మీద కూర్చోబెట్టి అందరి కంటే ముందుగా నడిపించాడు.

దావీదు గుఱ్ఱంమీద వెళ్తు ఆలోచనలో పడ్డాడు. దావీదు హృదయం విలవిల లాడింది. అహీనోయము, అబీగయీలు, ఇద్దరు చిన్న మగపిల్లలు ఎంత అల్లాడు తున్నారో, శత్రువులను ఎంత బ్రతిమాలుకుంటున్నారో. ఒక ప్రక్క తన భార్యల కోసం తాను ఈ విధంగా అల్లాడుతుంటే తన వారిని పోగొట్టుకొనిన తన వారు ఇంకా పెద్దగా ఏడ్వటం వినిపించింది.

దేవుడు ఎందుకు ఇలా చేశాడు? ఔను ఆయన న్యాయాధిపతి. గత సంవత్సరం నుండి తాను తన అనుచరులు చేసింది ఏమిటి? తన ప్రాణ రక్షణ కొరకు గాతునకు వర్తమానము తేగల పురుషులనైనను స్త్రీలనైను బ్రతకనియ్యలేదు గదా! వారి ఆర్తనాదాలు పెడచెవిని పెట్టాము.

దేవుని మీద పూర్తిగా విశ్వాసం తొలగిపోయింది. తన మీద ఆధారపడ్డ వారి రక్షణ కొరకు తనకు ఆధారమైన దేవుని విడనాడినాను. ఇప్పుడు ఆయన అత్యంత కరుణా సముద్రుడు. కాబట్టి తోటి వారికి చేసినట్లు తనకు చేయకుండా తన వారి ప్రాణాలను కాపాడినాడు. అందరూ గుఱ్ఱాల మీద ముందుకు వెళుతున్నారు. తాను మాత్రం ఒంటరితనం దొరికే వరకు గుఱ్ఱము నెమ్మదిగా నడిపి గుఱ్ఱము దిగి ఒక పొదచాటున మోకరిల్లాడు.

"యెహోవా కోపోద్రేకము చేత నన్ను గద్దింపకుము. నీ ఉగ్రత చేత నన్ను శిక్షింపకుము. నీ బాణములు నాలో గట్టిగా నాటియున్నవి. నీ చెయ్యి నా మీద భారముగా నున్నది. నీ కోపాగ్ని వలన నా ఎముకలలో స్వస్థతలేదు. నా దోషములు నా తలమీదుగా పొర్లిపోయినవి. నేను మోయలేని బరువువలె అవి నా మీద మోపబడియున్నవి. నా మూర్ఖత వలన కలిగిన నా గాయములు దుర్వాసనగలవై స్రవించుచున్నవి. నేను శ్రమచేత మిక్కిలి కృంగియున్నాను" అని ప్రార్థించాడు.

ఇప్పుడు దావీదు హృదయం కొంత నెమ్మదిగా ఉంది. ఎంతో ధైర్యంగాను ఉంది. తిరిగి గుఱ్ఱం ఎక్కి వేగంగా వెళ్ళి తన వారితో కలిసాడు.

ఎదురుగా మైళ్ళ కొలది వ్యాపించిన విశాలమైన మైదానం వద్ద ఆగిపోయారు. అది విశాలమైనదై చిన్న చిన్న గుబురు చెట్లతో చిన్న చిన్న దిబ్బలతో మరుగు స్థలాలతో ఉన్నది. దావీదు తన అనుచరులతో అక్కడే ఆగమని చెప్పాడు. ఇప్పుడు సాయంకాలం కావస్తుంది. అందరిని గుఱ్ఱాలు దిగి ప్రక్కన ఉన్న కొండ వెనుకగా వచ్చి గుఱ్ఱాలను కొండ క్రింద లోయలో కట్టి పదిమందిని వాటికి కాపలాగా ఉంచి కొండ వెనుక భాగం నుండి పైకి ఎక్కారు.

**(సశేషం)**

## గమనిక

క్రైస్తవ కథలు, సాక్ష్యాలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.

## సాక్ష్యాలకు ఆహ్వానము


మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.

# నీ ధనము దేవునికి అవసరమా?

**"నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును." (మత్తయి 6:21).** దేవుడు ఆరోగ్యం ఇస్తేనే కదా ఎవరైనా ఉద్యోగమో, వ్యాపారమో చేసి డబ్బు సంపాదించుకో గలిగేది. దేవుడు సృష్టించిన వాటి ద్వారా, ఆయన ఇచ్చిన ఆరోగ్యంతో డబ్బు సంపాదించుకొనే మనుష్యుల నుండి దేవుడు డబ్బును ఆశిస్తాడా? మరి దశమభాగము, కృతజ్ఞతార్పణలు ఇవ్వమని దేవుడు ఎందుకు చెప్పాడు అనే అనుమానం వస్తుంది కదా! ఎవరైనా ఒక వ్యక్తి తాను కష్టపడి పనిచేసినందువల్ల వచ్చే డబ్బు తన ఒక్కడి కోసమే కాకుండా ఆ డబ్బుని తన కుటుంబంలోని ప్రతి ఒక్కరికోసం ఖర్చు చేస్తాడు. మరి దేవుని ప్రేమించే వారు, దేవుడు తన కుటుంబంలో ఉన్నా డనుకుంటే, దేవుడు తన సృష్టికర్త అని భావిస్తే తను సంపాదించే ప్రతి పైసాలో కొంత భాగం దేవుని కోసం ఖర్చు చేస్తాడు. కాబట్టి మనం దేవున్ని ప్రేమిస్తున్నామో లేదో మన కష్టార్జితంలో నుండి దేవునికి భాగం ఇవ్వటంలోనే తెలుస్తుంది. దేవుడు ఆరోగ్యం ఇస్తేనే కదా ఒక మనిషి డబ్బు సంపాదించుకోగలుగుతున్నాడు. మరి మనకి ఆరోగ్య మిచ్చిన దేవునికి కృతజ్ఞతగా మన కష్టార్జితాన్ని దేవునికి పంచాలి. కాబట్టి మనిషి దేవున్ని ప్రేమిస్తున్నాడో ధనమును ప్రేమిస్తున్నాడో తెలుసుకోడానికి దేవుడు పెట్టే పరీక్షలలో ఈ దశమభాగ పరీక్ష ఒకటి. *"ఏలయనగా మీరు మీ దేవుడైన యెహోవాను మీ పూర్ణ హృదయముతోను మీ పూర్ణాత్మతోను ప్రేమించుచున్నారో లేదో తెలిసికొనుటకు మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు" (ద్వితీయో. 13:3).* ఈ లోకంలో సర్వసంపదలు సృష్టించిన దేవునికి ఆ డబ్బుతో అవసరమేమీ ఉండదు. దేవుడు డబ్బు ఆశించేవాడైతే ఆయన మనకిచ్చిన ఆరోగ్యానికి ఎంత వెల కట్టగలము? దేవుడిచ్చిన ఆరోగ్యానికి ఆయనకు కృతజ్ఞత చూపించకుండా, ఆ ఆరోగ్యాన్ని డబ్బు సంపాదించడం కోసం ఉపయోగిస్తున్నాం కాబట్టే దేవుడిచ్చిన ఆరోగ్యాన్ని ఆయన తిరిగి తీసేసుకుంటున్నాడు. ఈ లోకంలో అత్యంత ధనవంతులైన వారు నయంకాని జబ్బులతో బాధపడుతూ, తాము సంపాదించిన డబ్బుతో ఆ జబ్బుని పోగొట్టుకోలేక, ఆ జబ్బు పోగొట్టుకోడానికి మళ్ళీ దేవుని దగ్గరకే వస్తున్నారు కదా! అంటే దేవుడు తప్ప వారి జబ్బుని వారు సంపాదించు కున్న డబ్బు నయం చేయలేదని తెలుసుకోబట్టే కదా, దేవున్ని ఆశ్రయిస్తున్నారు. మరి ఆ జబ్బు రాకముందే దేవుని దగ్గరకు ఎందుకు రావడం లేదు? ఎందుకంటే వారు దేవుని కంటే డబ్బుని ఎక్కువగా ప్రేమిస్తారు కాబట్టి. డబ్బును ప్రేమించే వారు దేవున్ని ప్రేమించలేరు. డబ్బును ప్రేమిస్తూ దేవునికి చందాలిచ్చేవారు దేవున్ని ప్రేమించి ఇస్తున్నారా? డబ్బును ప్రేమించే వారు తమ డబ్బునిచ్చి నంత మాత్రాన దేవున్ని ప్రేమించినట్లా? దశమ భాగము ఇస్తే ఆకాశ వాకిళ్ళు విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరిస్తాడన్న ఆశతో ఇస్తున్నారేమో, లేదా తమ ఘనత కోసమో, దేవుని దగ్గర్నుండి ఆశీర్వాదాలు ఆశించో ఇస్తున్నారేమో లేదా దేవుడు ఏ కీడు రానీయకుండా వుండటం కోసమో ఇస్తున్నారనేగా అనుకోవాల్సివస్తుంది. ధనవంతులు తమ డబ్బును దేవునికి ఇవ్వడం ద్వారా దేవుని ప్రేమను, ఆయన మాత్రమే ఇవ్వగల ఆరోగ్యాన్ని కొనలేరు. దేవున్ని హృదయపూర్వకంగా ప్రేమించడం ద్వారానే దేవుని ప్రేమను పొందగలము. ఒక పేద విధవరాలు రెండు కాసులైన తన జీవనమంతయు దేవునికి ఇచ్చి ధనము విషయమై దేవుడు పెట్టిన పరీక్షలో నెగ్గింది. మరి మన సంగతేంటి? మనం దేవున్ని హృదయ పూర్వకంగా ప్రేమిస్తున్నామో లేదో మన కష్టార్జితాన్ని దేవుని కొరకు ఖర్చు చేయడం ద్వారా నిరూపించుకుందాం.



# 'నేను తోపుని'



కాలానుగుణంగా పదాల వాడుక కూడా మారిపోతుంది. గతంలో వీరులు, శూరులు అనేవారు. ఇప్పుడు తోపు, తురుము అంటేనే అర్ధమయ్యే పరిస్థితి. ఇవే సినిమా టైటిల్స్ వస్తున్నా యంటే ఈ పదాలు చాలా పాపులర్ అయ్యాయనే అర్థం. కాబట్టి ప్రస్తుత పదాలనే వాడితే మంచిది కదా! ఈ భూమి మీద మనుష్యుల మనుగడ ప్రారంభమైనప్పటి నుండి చాలామంది తోపులు, తురుములు పుట్టారు, చచ్చారు. భూమి మీద మొదటిగా 'నిమ్రోదు' తోపుగా ఉన్నాడు. అప్పటి నుండి తోపులు పుట్టుకొస్తూనే ఉన్నారు. ఇప్పుడైతే ఎవరికి వాళ్ళే తోపులు. ఎవరికి వాళ్ళు హెచ్చించుకొని తోపులై పోతున్నారు. ఒక మనిషికి గొప్పతనం దేనినిబట్టి వస్తుంది? ప్రపంచంలో ఆడ, మగ తేడా లేకుండా ఏ మనిషైనా తనను తాను హెచ్చించుకొనేది మొదటిగా తన ఆరోగ్యాన్నిబట్టి. రోగంతో బాధపడేవాళ్ళు నోరుమూసుకొని ఒక మూలన కూర్చుంటారు. ఆరోగ్యంగా ఉన్నవాళ్ళే రెచ్చిపోతూ రోడ్డెక్కుతారు. తర్వాత తెలివితేటలనుబట్టి హెచ్చించుకుంటారు. ఎక్కడో ఒకటి అరా తప్ప పుట్టే వాళ్ళందరూ తెలివితేటలతోనే పుడతారు. ఈ భూమి మీద మనకంటే తెలివితేటలు ఎవరికీ ఉండరనుకుంటేనే హెచ్చించుకుంటారు. తర్వాత అతి ముఖ్యంగా డబ్బునిబట్టి హెచ్చించుకోనివారు ఉండరు. తెలివితేటలు లేకపోయినా, రోగంతో బాధపడుతున్నా డబ్బుని చూసుకొని తెగ రెచ్చి పోతుంటారు. తర్వాత బలము, అందము, హోదా ఇవన్నీ మనుష్యులని హెచ్చించుకొనేలా చేస్తాయి. ఈ భూమి మీద పుట్టి చనిపోయిన వాళ్ళు, ఇప్పుడు జీవిస్తున్న వాళ్ళు తమను తాము హెచ్చించుకొని 'తోపు'లుగా భావించుకోడానికి వీటన్నిటిలో ఏదో ఒకటి కారణమయ్యేటప్పుడు 'నేను పెద్ద తోపుని' అనటానికి వీటికి మించినది ఏముంది? 'నేను తోపుని' అని అనుకున్న వాళ్ళంతా ఇప్పుడు ఎక్కడున్నారు? అందరూ భూమిలోకి పోయినోళ్ళేగా, మనం మాత్రం ఇక్కడే తిష్టేసుకొని కూర్చుంటామా? మనం కూడా ఏదో ఒకరోజు భూమిలోకి వెళ్ళాల్సిందేగా. ఈ మాత్రం దానికి ముఖానికి మేకప్ కొట్టుకొని, జేబులో డబ్బులు కుక్కుకొని, కండలు పెంచుకొని 'నేనే పెద్ద తోపుని' అని జబ్బ విరుచుకొని తిరగటం అవసరమా? మనల్ని మనం ఎంత ఎత్తుకి హెచ్చించుకుంటామో, దేవుడు మనల్ని అక్కడ నుండి పడేసినప్పుడు అంత పెద్ద దెబ్బ తగిలిద్ది. 'నన్ను క్రిందికి పడద్రోయగలవాడెవడని అనుకొనువాడా, నీ హృదయపు గర్వముచేత నీవు మోసపోతివి. పక్షిరాజు గూడంత యెత్తున నివాసము చేసికొని నక్షత్రములలో నీవు దాని కట్టినను అచ్చటనుండియు నేను నిన్ను క్రింద పడవేతును; ఇదే యెహోవా వాక్కు' (ఓబద్యా 1:3,4). మనం దేన్ని చూసుకొని 'తోపు'లుగా భావిస్తామో దాని ద్వారానే దేవుడు మనకి కష్టాలు పెడతాడు. దేవుడిచ్చిన ఆరోగ్యం, తెలివితేటలు, టాలెంట్స్‌ని బట్టి దేవునికి కృతజ్ఞత కలిగి ఉండకుండా, మనల్ని మనం తగ్గించుకోకపోతే వచ్చే ఏ కష్టానికైనా, బాధకైనా మనదే బాధ్యత. ఈ లోకానుసారమైన జీవితం జీవిస్తూ కష్టమొచ్చి నప్పుడు దేవుని దగ్గరకి వస్తే 'నా సన్నిధిని కనబడవలెనని మీరు వచ్చుచున్నారే నా ఆవరణములను త్రొక్కుటకు మిమ్మును రమ్మన్న వాడెవడు?" (యెషయా 1:12) అని ఒక్క తన్ను తంతాడు. అప్పుడు తెలుస్తుంది మనం తోపా, తురుమా అని. దేవునికి కృతజ్ఞత కలిగి తగ్గించుకొని, దేవుడు మనల్ని హెచ్చించడం ద్వారా మనం 'తోపు' అని నిరూపిద్దాం.


**ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు**

**9 4 4 0 2 1 7 7 2 6**

# మధ్యకాలము

అతని క్రూరమైన రాజ్యపాలన అతని మీద తిరుగుబాటుకు దోహదమ్మెనది. క్రీ.పూ.127లో అలగ్జాండర్ జబీనా అను నతడు అలగ్జాండర్ బాలాస్ కుమారుడనని చెప్పుకొనుచూ, ఈజిప్టు రాజైన టోలమిఫిస్కాన్ యొక్క సహాయముతో యుద్ధమందు జయించి, తూరుదేశమునకు తీసికొని వెళ్ళి అక్కడ అతని చంపెను.

ఈజిప్టు రాజైన టోలమి ద్వారా సిరియా సింహాసనమెక్కిన జబీనా అతనికి లోబడియుండవలెనని కోరినప్పుడు జబీనా తిరస్కరించాడు. అందువలన టోలమి తన కుమార్తె ట్రోఫీనాను నికనార్ కుమారుడైన అంతియోకస్ గ్రిఫినాకు ఇచ్చి వివాహం చేసి, అతనిని సిరియాకు రాజుగా చేసి, జబీనాను వెంబడించి బంధించి చంపెను.

ఈ విప్లవ సంఘటనల మధ్య హెర్కెనస్ సిరియా కాడి నుండి తప్పించుకున్నాడు. ప్రఖ్యాతిగాంచిన బోరిస్ గోపుర మును ఒక రాతిమీద నిర్మించాడు. యూదయ సరిహద్దులలో నున్న అనేక పట్టణాలను లోబరుచుకున్నాడు. సమరయులకు ముఖ్య పట్టణమైను షెకెమును క్రీ.పూ. 130లో లోబరుచుకొని, గెరాజీము కొండమీదనున్న దేవాలయమును నాశనము చేసాడు.

క్రీ.పూ. 129లో ఇదూమియ దేశము మీదకు దండెత్తి దానిని లోపరచుకొని వారిని యూదమతము స్వీకరించునట్లు చేసి, ఇదూమియను యూదుల కొరకు ఎదోముగా మార్చాడు. తరువాత రోమా సామ్రాజ్యంతో సత్సంబంధాలు నెలకొల్పుకొని సెనెటు ద్వారా ఇంతకముందు ఎన్నడును పొందియుండని ఆధిక్యతను ప్రత్యేక అధికారమును సంపాదించెను. తన కుమారులైన అరిస్టోబులస్, అంటిగోనస్ ద్వారా సమరయను ముట్టడివేసి పూర్తిగా నాశనము గావించెను.

ఈ ఘనకార్యముల తర్వాత అంతియోకస్ విదేశ దండ యాత్రల నుండి పూర్తి నెమ్మది అనుభవించెను. ఇంటి వద్ద కూడా ఎటువంటి ఒడిదుడుకులు లేకుండెను.

ఎలియాజరు అను ఒక పరిసయ్యుడు , హెర్కెనస్ యొక్క తల్లి యుద్ధఖైదిగా యుండెను కనుక అతడు ప్రధాన యాజకునిగా కొనసాగవీలులేదని చెప్పసాగెను. పరిసయ్యుల సమస్త శాస్త్రములు హెర్కెనస్ ఎరిగియుండెను.

యోనాతాను అనునొక సద్దూకయ్యుడు ఇతని స్నేహితుడై యుండెను. అతను ఈ పరిస్థితిని ఆధారము చేసికొని హెర్కెనస్‌ను తన గుంపులోనికి లాగుకొనెను. అతను కూడా ఈరిటాయముులో హృదయపూర్వకముగా అంగీకరించి పరిసయ్యుల మీద అనేక ఆంక్షలు విధించెను.

హెర్కెనస్ గొప్ప పరిపాలకుడు. ఆయన 30 సం॥లు పరిపాలించిన తర్వాత క్రీ.పూ.107లో మరణించునప్పుడు అయిదుగురు కుమారులుండినను ప్రధానయాజకత్వము, పరిపాలన తన జ్యేష్టకుమారుడైన యూదా అరిస్టోబులస్‌కు అప్పగించెను.

యూదుల చెర నాటినుండి క్రీ.పూ.107లో మొట్ట మొదటిగా కిరీటము ధరించి రాజుగా ప్రకటించుకొనిన వాడు అరిస్టోబులస్. కాని అతను బహు అనుమానము కలిగి క్రూరమైన స్వభావము కలవాడై యుండెను. తన తల్లిని చెరసాలలో వేసి ఆహారం ఇవ్వకుండా ఆకలితో చనిపోవునట్లు చేసెను. ఆంటిదోనస్ అను తమ్ముని తప్ప మిగిలిన వారి నందరిని చెరసాలలో వేసెను. అయినను అతనిని క్రీ.పూ. 106లో అతి ఈర్షతో హత్య గావించెను. తన క్రియలన్నిటికి తర్వాత పశ్చాత్తాపపడి, ఒకే ఒక్క సంవత్సరము పరిపాలన తర్వాత గొప్ప దుఃఖముతో తన ప్రాణమును విడచెను. కొద్ది కాలమైనను ఆంటిదోనస్ ఇతూరీయులను అదుపులో ఉంచి, వారు యూదా మతమును స్వీకరించునట్లు బలవంతము చేసెను. ఈ కాలములోనే పాంపే, సిసారియో జన్మించారు.

మరణించిన అరిస్టోబులస్ భార్యయైన సలోమె చెరలో ఉన్న అలగ్జాండర్ జొన్నానస్ అను మూడవ మరిదిని చెరలో నుండి విడిపించింది. అదే విధంగా మిగిలిన ఇద్దరిని కూడ చెఅనుండి తప్పించింది. కాని జొన్నానస్ సింహాసనమును స్థిరపరచుకొనిన తర్వాత కుట్ర చేసున్నాడన్న నెపంతో ఒక సహోదరుని చంపివేశాడు. అబ్షాలోము అనే ఆఖరు సోదరుని చేరదీస్తాడు.

**(సశేషం)**

సాక్ష్యము

# షేక్ జాని (జాన్సన్)

నా పేరు షేక్ జాని. గుంటూరు నా యొక్క జన్మస్థలం. మా తల్లిదండ్రులకు నలుగురు కుమారులు. నలుగురు కుమార్తెలు. నేను రెండవ కుమారుడను. యౌవనప్రాయంలో ఉండగా మాయాబజార్‌లో మోటర్ మెకానిక్‌గా పనిచేస్తూ బాగా డబ్బు సంపాదించేవాడను. వృత్తిలో ఎలాంటి మోసాలు చేయడానికైనా వెనుకాడేవాడను కాను. విపరీతంగా బ్రాంది త్రాగేవాడను. వ్యభిచార దాహంతో రాత్రులు 12 గంటల తర్వాత వ్యభిచారగృహాలకు, క్లబ్బులకు వెళ్ళేవాడను. ఎంతో మంది స్త్రీల జీవితాలతో ఆట్లాడుకున్నాను. బహుకామాంధుడనై తిరిగాను. చర్చికి వెళ్ళే స్త్రీలతో సరసాలాడేవాడను. వారిపై చిన్న చిన్న రాళ్ళు విసిరేవాడను. త్రాగుడు, వ్యభిచారం, జూదం, పోకిరి చేష్టలు ఎన్నున్నప్పటికి సంవత్సరానికి ఒకసారైనా నల్గొండ జిల్లాలో ఉన్న జానపాటి సైదులు దర్గాకు మేకపోతులతో, పొట్టేళ్ళతో వెళ్ళి బలి నర్పించేవాడను. అక్కడ కార్యక్రమాలు ముగించుకొని తిరుగు ప్రయాణంలో బాగా త్రాగి బంధుమిత్రులతో కేరింతలు కొడుతూ ఇంటికి చేరేవాడను. నా కులమే గొప్పది, నా మతమే గొప్పది, నా భక్తి మార్గమే గొప్పదన్న దురభిమానం నాకుండేది. నేనెంతో పవిత్రుడనని విర్రవీగేవాడను. అందగాడిననే అహంకారం కూడా నాకుండేది. కులస్తులను బహుగా ప్రేమించేవాడను. వారు ఏప్పుడూ నా ప్రవర్తనను మార్చుకోమని నన్ను హెచ్చరించలేదు. కేవలం మతాన్ని గురించి మాత్రమే చెప్పే వారు. క్రైస్తవులన్నా, క్రీస్తు అన్నా నాకెంతో అసహ్యంగా ఉండేది.

ఇలా జరుగుతున్న కాలంలో నేను క్రైస్తవుడనని చెప్పి గుంటూరుకు చెందిన ఎస్తేరు అనే అమ్మాయిని మోసం చేత వశం చేసికొన్నాను. ఆమెను తీసుకొనిపోయి ఒకచోట మకాం పెట్టాను. వారి బంధువులు ఈ విషయం తెలుసుకొని పోలీసులకు రిపోర్టు ఇవ్వగా పోలీసులు వచ్చి మా ఇద్దరిని రసూలు పేట పోలీస్‌స్టేషన్‌కు తీసుకొని వెళ్ళారు. కొంత సేపైన తర్వాత యస్.ఐ. కోటిరెడ్డిగారు వచ్చారు. ఆయన చాలా భయంకరుడు. ఆయన నా దగ్గరకు వస్తూనే లాఠీ ఊపుతూ ఏరా! బాగా క్రొవ్వు పట్టిందా? నీ సంగతి చూస్తాను అంటూ ఆమె దగ్గరకు వెళ్ళి ఆమెను ప్రశ్నించాడు. అప్పుడు ఎస్తేరు, జానీ నన్ను బలవంతం చేయలేదు. నన్ను బలవంతంగా బంధించలేదు. మేమిద్దరం మేజరులం పెద్దవారము. నేనే ఇష్టపూర్వకంగా ఆయనతో వచ్చాను అని చెప్పింది. అప్పుడు పోలీసు ఇన్స్‌పెక్టర్ నన్ను ఏమి చేయలేదు. మమ్ములను ఇద్దరిని బయటకు పంపించి వేశాడు. ఎస్తేరు బంధువులు ఆమెను తిట్టి, నువ్వు అక్కడే అతనితో చావు అని చెప్పి వెళ్ళిపోయారు. నా స్నేహితులు, బంధువులు ఎస్తేరును వదలి రమ్మన్నారు. నేను ఎస్తేరును వెళ్ళిపో అన్నాను. కాని ఎస్తేరు నన్ను వదలలేదు. నా వెంట పడింది. నేను కాలితో తన్నాను. నీది నీచకులము నేను నవాబును పో అన్నాను. ఆమె నన్ను వదలలేదు. ఏడుస్తూ నా కాళ్ళను మెలివేసుకొంది.

ఇక నేను చేసేదిలేక ఆమెతో కాపురం ప్రారంభించాను. ఆమెను చాలా హింసించాను. అన్ని భరించింది. తర్వాత కొంతకాలమునకు విశాఖపట్టణం స్టీలుప్లాంటు వద్ద నా వ్యాపారం ప్రారంభించాను. లక్షలు గడించాను. రోజు త్రాగి తిరిగి ఇంటికి వచ్చేవాడిని.

యేసు ఫోటో ఒకటి బల్లమీద ఉన్నది. నేను బ్రాంది త్రాగటానికి కూర్చున్నప్పుడు ఆ ఫోటోను ప్రక్కకు పడవేసి బ్రాంది గ్లాసు పెట్టుకొని త్రాగాను.

ఒకరోజు నేను మధ్యాహ్నం అలవాటు తప్పి ఇంటికి రాగా నా భార్య మరొక వ్యక్తితో కలిసి ఇంటిలో మోకరించి ప్రార్థిస్తున్నది. నాకు చాల కోపం వచ్చింది భర్త లేనప్పుడు పరాయి మగవానిని ఇంట్లోకి రప్పించినందుకు ఆమెను తిట్టి ఆ దైవజనునితో "మరోసారి నా ఇంట్లో కనబడ్డావంటే నీ కాళ్ళు విరగగొడ్తాను, జాగ్రత్త "అని హెచ్చరించాను. ఆ దైవజనుడు కన్నీటితో నా ఇంటి నుండి వెళ్ళిపోయాడు. ఎస్తేరు ఇంటిలో పెట్టిన యేసుప్రభు ఫోటోను కూడా బలవంతంగా తీయించాను. "ఫోటో లేవి కనపడకూడదు. పాస్టర్లు ఎవ్వరూ ఇంటికి రాకూడదు" అని ఆమెను గట్టిగా హెచ్చరిక చేశాను.

ఇలా జరుగుతుండగా కొన్నాళ్ళకు నా పరిస్థితి తారు మారైపోయింది. వర్క్‌షాపు బాగా నష్టాల్లో పడిపోయింది. హఠాత్తుగా అగాధంలో పడిపోయాను. అప్పులు బాగా పెరిగిపోయాయి. "నీ చెడుతనమును నీవు ఆధారము చేసి కొని ఎవడును నన్ను చూడడని అనుకొంటివి. నేనున్నాను నేను తప్ప మరి ఎవరునూ లేరని నీవనుకొనునట్లుగా నీ విద్యయు నీ జ్ఞానమును నిన్ను చెరిపివేసేను" అన్న వాక్యం (యెషయా 47:10) ప్రకారం నా యొక్క చెడుతనము నా అహంకారం నన్ను హీనస్థితికి లాక్కొని పోయాయి. తినడానికి తిండిలేదు. ఆదరించేవారు కరువయ్యారు. ఒక్క నాన్ రొట్టె తెచ్చుకొని చెరిసగం తిని, నీళ్ళు త్రాగి పడుకునే స్థితికి దిగజారిపోయింది కుటుంబము. ఆ పరిస్థితిలో కూడా నా భార్య ప్రభువును నమ్ముకుందాము అని చెప్పగా "ఆ మాట మాత్రం చెప్పవద్దు" అంటూ అనేకసార్లు ఆమెపై మండి పడ్డాను.

అప్పుల వాళ్ళకు కనపడకుండా రుమాలు అడ్డం పెట్టుకొని తిరిగాను. త్రాగిన మైకంలో అనేకసార్లు వస్త్రహీనుడనుగా బజార్ల వెంటపడిపోయాను. ఆ స్థితిలో ఎస్తేరు నన్ను వెదుక్కుంటూ వచ్చి ఇంటికి తీసుకొని వెళ్ళేది. నా దుస్థితిని పోగొట్టుకోవాలని అనేకమంది మాంత్రికులను, శకున గాళ్ళను ఆశ్రయించాను. గడియారం, ఉంగరాలు తాకట్టు పెట్టి కాకినాడ నుంచి మాంత్రికుని పిలిపించి వాని కాళ్ళకు మొక్కాను. అతడేవేవో నిమ్మకాయలు, కొబ్బరికాయలు మంత్రించి కట్టాడు. కాని పరిస్థితి బాగుపడకపోగా ఇంకా సమస్యలధికమయ్యాయి. కొందరు చెప్పిన సలహా మేరకు శనిగ్రహ పూజ చేయించాను. ఇంకా శని అధికమైంది ఆమె చేతులు దేవుని వైపు చూస్తుండగా నా చేతులు మంత్రగాళ్ళ వైపు, కులం వైపు, మతం వైపు చాపబడ్డాయి. ఒక్క దయ్యాల రెడ్డి అనే వ్యక్తికే ఆరు లక్షల రూపాయలు అప్పుబడ్డాను. అప్పుల బాధలు తట్టుకోలేక గుంటూరు వచ్చి ఆస్తిలో వాటా పంచి ఇమ్మని తల్లి నడిగాను. "కంఠంలో ప్రాణముండగా అది జరుగదు" అని నిర్దయగా చెప్పేసింది నా తల్లి. చెల్లిని ఆశ్రయించి నాకు రావలసిన దబ్బివ్వమని అడిగాను. ఆమె వీలుపడదన్నది. అన్న దగ్గరకు వెళ్ళాను. ఎవరి ద్వారా సహాయం దొరకలేదు. గాజువాకకు తిరిగి ప్రయాణ మయ్యాను. బ్రతకడం వ్యర్థం, చనిపోవడం మేలను కున్నాను. ఎప్పుడూ ఎ.సి. కంపార్టుమెంటులో ప్రయాణించే నేను పాసింజర్ బోగిలో ప్రయాణం చేస్తున్నాను. తిండిలేదు. ఆకలి బాధతో ఉన్నాను. లెట్రిన్‌కు సమీపంలో క్రింద కూర్చొని ఎవరైనా చూస్తే హేళన చేస్తారేమో అనుకొని రెండుకాళ్ళ సందులో తలకాయ పెట్టుకొని, లోలోన ఏడుస్తూ కన్నీరు కారుస్తున్నాను. ఇంతలో చిన్న కునుకుపట్టింది. ఎన్నడు లేని విధంగా ఒక దర్శనం కలిగింది.

ఒక బండమీద నిలబడి ప్రభువు తన గొఱ్ఱెలను కాస్తున్నాడు. లోయలో గొఱ్ఱెలు మేస్తున్నాయి. ఆయన చంకలో ఒక గొఱ్ఱెపిల్ల ఉన్నది. ఆయన నన్ను పిలచి నాతో అంటున్నాడు. "నీ వెందుకు మార్గము కాని మార్గములో వెళ్ళుచున్నావు? నేను– "అయ్యా అందరూ నన్ను మోసం చేశారు" అన్నాను. ఆయన మరలా నాతో "నీ డబ్బు నిన్ను ఆదరించలేదా?" అన్నప్పుడు నేను "నా డబ్బు నన్ను విడచి ఎక్కడికో వెళ్ళిపోయిందయ్యా" అన్నాను. మరలా ఆయన "నీ కులం నిన్ను ఆదుకోలేదా?" అన్నప్పుడు నేను "నా కులం నన్ను నడిరోడ్డుపై వదిలి వేసింది" అన్నాను. అప్పుడు మరలా ఆయన నీ రక్తసంబంధులు నిన్ను చేరదీయలేదా? అన్నప్పుడు నేను "వారు నన్ను అప్పుల వాళ్ళకు అప్పగించారు" అన్నాను. అప్పుడు ఆయన నన్ను ఓదార్చుతూ "నా వైపు చూడు. నన్ను విశ్వసించు, సమస్తము నీకిస్తాను" అని చెప్పి ఆయన నిలుచున్న బండపై నన్నునూ నిలబెట్టి ఒక రొట్టెను తినిపించి, టెంకాయ చిప్పలోని ద్రాక్షారసం త్రాపించాడు. వెంటనే నాలోని చీకటి తొలగి కన్నులలోని అహంకారపు పొరలు రాలిపోయినట్లనిపించింది.

ఇంటికి వెళ్ళి నేను తీపించిన ఆ ఫోటో నాకు చూపించమని ఎస్తేరును అడిగాను. ఆమె భయపడి నాకివ్వలేదు. ఆ ఫోటో నాకివ్వకపోతే నేను చనిపోతాను. ఇక బ్రతకను అన్నాను. ఇస్తాను కాని ఎందుకో చెప్పు అని ఆమె అడగగా "ఈ రోజు ఫోటోలో ఉన్నరీతిగానే ప్రభువు నాకు దర్శన మిచ్చాడు "అన్నాను. ఆమె బోరున ఏడ్వడం ప్రారంభించింది. " నా ఖర్మకాలి నేనేడుస్తుంటే నీ వెందుకే ఏడ్వడం" అంటూ

ప్రశ్నించగా "17 సంవత్సరాలుగా కన్నీళ్ళు విడచి ప్రార్థిస్తున్న నాకు కలగని దర్శనం నీకు కలిగిందా! అయ్యా!" అంటూ ఇంకా ఏడ్వసాగింది. దుష్టులను, దుర్మార్గులను రక్షించడానికే ఆయన ఈ లోకానికి వచ్చాడని చెప్పి, నశించిన దానిని వెదకి రక్షించుటకే ఆయన ఈ లోకానికి వచ్చాడన్న వాక్యాన్ని (లూకా 19:10) కూడా చదివి వినిపించింది.

ఇది జరిగిన కొన్నాళ్ళకు దయ్యాలరెడ్డి మా ఇంటికి నేరుగా రానేవచ్చాడు. నేను నా భార్య ప్రార్థన చేసికొను చుండగా వచ్చి నిలుచున్నాడు. పెద్దపులిని చూచినంత భయమేసింది నాకు. "నాకు నీవు 6 లక్షలు అసలు 1 లక్షా 20 వేలు వడ్డీ ఇవ్వాలి. కనీసం ఒక్కరూపాయి జమ లేదు. సమాధానం కూడా లేదు. రేపు నీవు 10 గంటలకు నా వద్ద ఉండాలి లేకపోతే ఏమి జరుగుతుందో బాగా ఆలోచించుకో" అంటూ కోపంతో వెళ్ళిపోయాడు. అతడు బహు కోపిష్టి, క్రూరుడు, ఋణం తీర్చేవరకు వదిలి పెట్టడు. బాగా కంగారు పడిపోయాను. వ్యధ చెందాను. రెండవరోజు ఉదయాన్నే నా భార్య "నీవు వెళ్ళి పరిస్థితి చెప్పు, నీవు తిరిగి వచ్చేంత వరకు నేను ప్రార్థన చేస్తూనే ఉంటాను. ప్రభువు తప్పక సహాయం చేస్తాడు" అంటూ ధైర్యపరచి పంపేసింది. నేను వెళ్ళేసరికి 10 మంది మనుషులతో దయ్యాలరెడ్డిగారు ఉన్నాడు. వణుక్కుంటూ వెళ్ళి పిల్లిలా నిల్చున్నాను. డబ్బేందుకు కట్టలేదని నన్నడిగాడు. పరిస్థితి అంతా చెప్పి భోజనానికే ఇబ్బంది పడుతున్నానని దీనంగా చెప్పాను. కఠిన హృదయం కరిగిపోయింది. గుమస్తాను పిలిపించి 50 వేల రూపాయల చెక్కు నా పేర వ్రాయించి ఇచ్చి, ఈ డబ్బుతో మరలా పనిని ప్రారంభించు, ఎవరైనా నీకు బాధ కలిగిస్తే నాపేరు చెప్పు వెళ్ళు" అని చెప్పి పంపించాడు.

ప్రియమైన దేవుని బిడ్డలారా! సహోదరి సహోదరులారా ప్రభువు ఎంత ఆశ్చర్యకరుడో చూడండి. అసాధ్యం అనుకున్న వాటిని ఆయన సుసాధ్యం చేస్తాడు. ఇంటికి వెళ్ళాను. క్రమంగా బైబిల్ చదవడం ప్రార్థన చేయడం ప్రారంభించాను. ఒకనాడు కాళ్ళు విరగగొడ్తానని నేను హెచ్చరించిన ఆ దైవజనుని మందిరానికి నేను నా భార్య కలసి వెళ్ళాము. ఆయన మమ్ములను చూచి కన్నీరు కార్చడం ప్రారంభించాడు. నేను "మీరు ఎందుకు కన్నీరు కారుస్తున్నారు? నన్ను క్షమించండి. మిమ్ములను బాధపెట్టినందుకు" అన్నాను. ఆయన "ఇవి కన్నీళ్ళు కావయ్యా! ఆనంద భాష్పాలు. ప్రభువు నా ప్రార్థన ఆలకించి నీ మనసు మర్చాడయ్యా! ఈ సంతోషాన్ని భరించలేకపోతున్నానయ్యా" అన్నాడు. ఆ తర్వాత సంఘంతో కూడి ఆయన నా షాపుకు వచ్చి నిమ్మకాయలు, టెంకాయలు అన్ని తొలగించి బకెట్ నీళ్ళలో ప్రార్థించిన కొబ్బరినూనె (యేసు రక్తమును) కలిపి నాలుగు మూలలు చల్లాడు. ఆ తర్వాత సంఘమంతా కన్నీటితో ప్రార్థన చేస్తుండగా నాకు కళ్ళనిండా నీళ్ళు తిరిగాయి. వీరెవరు? నా బంధువులా?, నా రక్త సంబంధులా?, నా కులం వాళ్ళా? లేక నా మతం వాళ్ళా? నా కోసం ఎందుకు ఇంతగా ఏడుస్తూ ప్రార్థిస్తున్నారు? అంటూ ఆశ్చర్యంలో మునిగిపోయాను. ఒక సంవత్సరము 4 నెలలు తిరగక ముందే 6 లక్షల రూపాయల బకాయి తీర్చగలిగాను. ప్రభువు దర్శించిననాడే నాలోని వ్యసనాలన్ని దూరమైపోయాయి. ఆ దైవజనుని ద్వారా (ఇమ్మానియేలు గారు) రక్షణ పొందాను. నా పేరు జాన్సన్‌గా మార్చబడినది.

ప్రియులారా! ఒకనాటి కామాంధుడనైన నాకు కళ్ళు తెరిపింపచేసి ఆయన దర్శనభాగ్యం నాకు ప్రసాదించాడు. ఎంతోమంది ఆత్మీయ సహోదరీ సహోదరులను తల్లిదండ్రులను నాకిచ్చాడు. కడుపునిండా కూటికి నోచుకొని నన్ను ఎంతోమంది కడుపు బాధ తీర్చేవానిగా చేశాడు. కులమతాల కట్ల నుండి నన్ను విడిపించి సర్వ స్వతంత్రునిగా చేశాడు. ప్రస్తుతము నేను పొందుతున్న రక్షణానందము వర్ణించలేను. అది పొందిన వారికే అర్థమవుతుంది. భయము, చింత, దిగులు నాదరికే ఆయన రానివ్వడు. దూర సుదూర ప్రాంతాలకు వెళ్ళి నా రక్షకుడైన క్రీస్తు నా జీవితంలో చేసిన కార్యాలను వేలమంది ఎదుట సాక్ష్యం ద్వారా తెలియ చేస్తున్నాను. సదా నా కొరకు ఆత్మీయ సహోదరులెల్లరు ప్రార్థిస్తారని ఆశిస్తున్నాను. గాజువాక నుండి వచ్చి ప్రస్తుతం గుంటూరులో స్థిరపడిపోయాను.

# నీ సృష్టికర్త

దేవుని సృష్టిలో అత్యంత క్లిష్టమైది మరియు అద్భుతమైనది మానవశరీర నిర్మాణం. ఈ మానవ శరీరం తల్లి గర్భంలో ఒక్క కణంగా మొదలై క్రమక్రమంగా చక్కటి శిశువు ఆకారాన్ని, భూమిపైకి వచ్చాక చక్కటి అవయవాలతో అంగ సౌష్టవం కలిగిన శరీరముగా తన రూపం మార్చుకుంటుంది.

కంటికి కనిపించని కణం ఒక క్రమ పద్ధతిలో ఎదుగుతూ ఇంత అద్భుతమైన శరీరముగా మారడం నిజంగా ఒక వింత.

ఇంత అద్భుతమైన శరీరానికి కారణమైన కణం కేవలం $10^{-9}$ గ్రాముల బరువు కలిగి ఉంటుంది అంటే ఒక గ్రాములో ఒక బిలియన్ ($10^{9}$) కణాలు ఉంటాయి. అంటే ఒక గ్రాము మానవ శరీరంలో దాదాపు 1,000,000,000 కణాలు ఉంటాయన్నమాట. ఈ కణం 6మైక్రోమీటర్ల వ్యాసం కలిగి ఉంటుంది. ఈ వివరాలనుబట్టి కణం పరిమాణాన్ని మనం అంచనా వేయవచ్చు.

అయితే ఇంత చిన్న కణంలో దాదాపు 10 రకాలైన కణ భాగాలు ఉంటాయి. ఉదా: కేంద్రకం (కణం మధ్య భాగం), కణద్రవ్యజాలం, కణవలయాలు, మైటోకాండ్రియా, రైబోజోమ్స్, ప్రొటీన్ మొదలైనవి. కంటికి కనిపించని కణమే ఒక వింతైతే ఆ కణంలో మళ్ళీ కొన్ని కణభాగాలు ఉండటం అవన్నీ వాటి వాటికి నిర్ణయించబడిన నిర్దిష్ట విధులను నిర్వర్తించడం మహాఅద్భుతం అని చెప్పడం అతిశయోక్తి కాదు.

ఈ కణాలువాటంతతట అవే అభివృద్ధి చెందుతుంటాయి కనుక వీటిని జీవకణాలు అంటారు. మనవ శరీరంలో రకరకాల జీవకణాలు ఉంటాయి. ఉదా: న్యూరాన్స్ (మెదడులో ఉండే కణాలు), రక్తకణాలు (రక్తంలో ఉండే కణాలు), చర్మకణాలు (చర్మం మీద ఉండే కణాలు), మయోసైట్స్ (కండరాలలో ఉండే కణాలు) ఇవే కాక ఇంకా ఎన్నో రకాల కణాలు ఉంటాయి. ఇవన్ని వేరు వేరు విధులను నిర్వర్తిస్తాయి. అంతేకాక వీటి పరిమాణాలు, ఆకారాలు, విధులు అన్ని వేరు వేరుగా ఉంటాయి. ఉదా: న్యూరాన్స్ సన్నగా పొడవుగా ఉండి ఎలక్ట్రిక్ సిగ్నల్స్ ద్వారా సమాచారాన్ని చేరవేస్తుంటాయి. చర్మకణాలు ఒకదానితో ఒకటి చాలా దగ్గరగా అతుకబడి ఒక గట్టి పొర/ వలయం వంటి నిర్మాణాన్ని ఏర్పరచి తద్వారా బయటి వాతావరణంలోని బాక్టీరియా శరీరంలోనికి రాకుండా రక్షిస్తుంది. మయోసైట్స్ ప్రత్యేకమైన ఆకారాన్ని కలిగి సంకోచ వ్యాకోచాల ద్వారా కదలికలకు తోడ్పడుతుంటాయి. రక్తకణాలు డోనట్ ఆకారంలో ఉండి శరీరంలోని ప్రతి కణానికి కావల్సిన ఆక్సిజన్‌ను అందజేస్తుంటాయి.

మానవ శరీరంలో దాదాపు 37.2 ట్రిలియన్ కణాలు ఉంటాయట. అంటే దాదాపు 37,000,000,000,000 కణాలన్నమాట.

ఒక సెకనుకు ఒక కణం చొప్పున లెక్కిస్తే మనిషి శరీరంలోని కణాలన్నీ లెక్కించుటకు 1 మిలియన్ సంవత్సరాల సమయం పడుతుందట. అంటే 10,00,000 సంవత్సరాలన్నమాట. దాదాపుగా మానవ శరీరంలో 200 రకాలు కణాలు ఉన్నాయట.

కంటికి కనిపించని కణం, అందులోని భాగాలు, వాటివిధులు, అవయవానికి అనుగుణంగా రకరకాల కణాలు వాటి విధులు ఇవన్ని గుర్తించుకోవడమే చాలా కష్టం కాగా వాటన్నిటిని ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసి నీకొక ప్రత్యేకమైన ఆకారాన్ని కలిగించి, అవన్నీ సరైనా రీతిలో పనిచేయునట్లు (ఆరోగ్యాన్ని ఇచ్చి) చేసిన దేవుడు నీ(నా) పట్ల ఎంతో ప్రత్యేకమైన శ్రద్ధ కలిగి ఉన్నాడని ఇట్టే తెలియుచున్నది.

చదువరీ! ఇకనైన దేవుని తేలికగా తీసుకొనక ఆయన అపరిమిత జ్ఞానసంపద, శక్తి సామర్థ్యాలనుబట్టి ఆయనకు భయపడుటను నేర్చుకొని, ఆయనపట్ల కృతజ్ఞత కలిగి జీవిస్తూ, ఆయన ప్రేమను రూచిచూచి తెలుసుకొని నీ జీవితమును ధన్యం చేసుకొనుము.

ఆధునిక దృక్పథం

క్రొత్త కోణాలు

## 13. ఆనందించండి-సంతోషించండి

**"సంతోషించి ఆనందించుడి పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందున్న ప్రవక్తలను హింసించిరి" మత్త.5:11**

Rejoice, and be exceeding glad: for great is your reward in heaven: for so persecuted they the prophets which were before you_ KJV.

**హింసాకాండలో పండ్లికలించి నవ్వలేము, చంకలు తట్టి గంతులేయలేం. అయినా, యేసు సంతోషించ మంటున్నాడు, ఆనందించమంటున్నాడు. అంటే, సంతోషానికి, ఆనందానికి క్రైస్తవ నిర్వచనమే మన ఊహకందని దన్నమాట. ఈ ఆనందం ఐహిక వస్తు సముపార్జన, కేవలం ప్రశాంత ఆలయ వేడుకల్లో కలిగే భ్రాంతి కాదు గాని యేసు ఆజ్ఞలను శిరసావహించడంలో కలిగే బాధలో కూడ ఆనందం.**

ధన్యతలు, ధన్యతల రూపంలో వ్రాయబడ్డవి 8 మాత్రమే. (మత్త.5:3-10). 11,12 వచనాల్లోనివి భిన్నంగా వ్రాయ బడ్డాయి. వాటిని కూడ ధన్యతలుగా భావించటంలో అట్టే పొరపాటు లేదు. ధన్యతకు ముఖ్య సూచిక పరమానంద భరితమవటం.

మత్తయిలో వ్రాయబడ్డ ధన్యతలను పోలినవి నాల్గింటిని లూకా కూడా గ్రంథస్థం చేశాడు. ఇవి ఒకే సంఘటనగా అనుకొనే వారున్నా, పూర్వోత్తరాలు చదివితే ఈ రెండు వేర్వేరు సందర్భాల్లో చెప్పినట్లు కనుపించక తప్పదు.

మత్తయిలో ఆయన యొద్దకు బహుజన సమూహములు ఆయనను వెంబడించ (4:25)గా, 'ఆయన ఆ జన సమూహా లను చూచి కొండయెక్కి కూర్చుండగా ఆయన శిష్యులు ఆయన యొద్దకు వచ్చిరి. అప్పుడాయన నోరు తెరచి ఈలాగు బోధింప సాగెను (5:1,2) అని ఉంది.

లూకాలో ఆయన ప్రార్థన చేయుటకు కొండకు వెళ్ళి, దేవుని ప్రార్థించుటయందు రాత్రి గడిపెను. ఉదయమైనప్పుడు ఆయన తన శిష్యులను పిలిచి వారిలో పన్నెండుమందిని ఏర్పరచి వారికి అపొస్తలులు అను పేరు పెట్టెను... ఆయన వారితో కూడ దిగి వచ్చి మైదానమందు నిలిచినప్పుడు... బహుజన సమూహములు ఆయనను చుట్టు ముట్టిరి. అంతట ఆయన శిష్యుల తట్టు పార చూచి ఇట్లనెను. (6:12-20) వ.22లో 'మనుష్యకుమారుని నిమిత్తము మనుష్యులు మిమ్మును ద్వేషించి, వెలివేసి నిందించి మీపేరు చెడ్డదని కొట్టివేయునప్పుడు మీరు ధన్యులు' అంటూ, వ.23లో 'ఆ దినమందు మీరు సంతోషించి గంతులు వేయుడి; ఇదిగో మీ ఫలము పరలోకమందు గొప్పదై యుండును; వారి పితరులు ప్రవక్తలకు అదే విధముగా చేసిరి' అని బోధించాడు.

ఈ రెండు భాగాలలో చదివిందాన్నిబట్టి, యేసు ఈ విష యాలను చెప్పినప్పుడు (కొండమీదగాని, మైదానంలోగాని) ఆయనతో బహుజన సమూహముండింది. వారాయన బోధల మాట ఎలా ఉన్నా తమ రోగాలు కుదురాయనే ఆశాభావం బాగా వ్యక్తమవుతుంది.

కనుక, మనం గ్రహించాల్సింది, ఈ మాటల్ని ఆయన ప్రత్యేకించి తన శిష్యులనుద్దేశించి చెబుతున్నాడనే విషయం. వారిని తన సేవకు ఏర్పరచుకొన్నాడు. అపొస్తలులని కూడ ప్రత్యేక బిరుదు నిచ్చాడు. అంటే, సువార్తికులన్నమాట. అంటే, ఒక విద్యుక్త ధర్మానికి ప్రత్యేకించి అభిషేకిస్తూ (ordain) న్నాడన్నమాట. కనుక, ఈ మాటలు తన పరలోక రాజ్య చట్టాగానికి తొలిపలుకులే గాక, తన శిష్యులకిచ్చిన అభిషేక ప్రసంగంగా కూడ ఈ ప్రభోదాన్ని గ్రహించవచ్చు.

### ఆనందించటంలో క్రొత్తకోణం

యేసు పిలుపును మారుమాటాడకుండా అనుసరించి వెంబడిం చిన వారు ఆ పన్నెండుమంది శిష్యులు. నాకప్పుడప్పు డనిపిస్తుంది-యెహోవా దేవుడు అబ్రాహామును పిలిచిన విధానానికి, యేసు తన శిష్యులను పిలిచిన విధానానికి ఎంత భేదం ఉందని!

ఆది.12:1-4లో, 'యెహోవా నీవు లేచి నీ దేశము నుండియు నీ బంధువుల నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము. నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును. నీవు ఆశీర్వాదముగా నుందువు...'

ఆది.12:7లో, నీ సంతానమునకు ఈ దేశమిచ్చెదను....' ఆది.12:14లో, నీ సంతానమును భూమి మీదనుండు రేణు వులవలె విస్తరింపజేసెదను...'

ఆది.15:5లో, నీ సంతానము ఆకాశనక్షత్రములగుననెను.

యెహోవా మాటలు విస్తారమైన బహుమానాన్ని సూచిం చినా, అబ్రాహాము చేయాల్సిన త్యాగం, స్వజనుల్ని, దేవుళ్ళను, కులమత సాంప్రదాయాల్ని వదలటం, దేవునికి విధేయుడై

ఉండటం ఆ బహు మానాలకు ప్రాతిపదికలైన షరతులుగా ఉన్నాయి. అయినా, బహుమానాలు కొట్టొచ్చినట్లు కాన వస్తున్నాయి.

అదే యేసుప్రభువు తన శిష్యులను పిలిచినప్పుడుగాని, సువార్త సేవకు పంపినప్పుడుగాని ఆశలు రేపే ఒక్కమాట కూడ వినిపించదు. ఆయన వాగ్దానం చేసిందాన్లో ఒక్క ఐహికానందం గాని, ఆస్థిపాస్తులుగాని సూచింపబడలేదు. అంతా కష్టాలు: అపవాదులు, చెరసాలలు....

సంతోషించుడి, ఆనందించుడి అనే ఎగదోసే మాటలెంత బలమైనవో చూడగలం. ఈ లోకంలో ఏమి మేలు, ఏమి ఫలితం, ఎంత శాంతి దొరుకుతుందని ఆనందించమంటు న్నాడు? అంటే, యేసు చెప్పే మాటలకు అర్థాలు వేరే: వాటిని గ్రహించాల్సిన కోణాలే వేరు. ఇహలోకంలో ఎలాంటి ప్రతి ఫలం ఉండకపోవచ్చుననేది స్పష్టంగా కనుపిస్తుంది. ఇది ప్రత్యేకించి సువార్తికులు, బోధకులు, మిషనరీలు, పాస్టర్లు గ్రహించాల్సిన సత్యం.

## పూర్వ ప్రవక్తలు

యేసు, తన శిష్యులను ప్రోత్సహిస్తూ, వారికి రాబోయే ఫలితాలను పూర్వ ప్రవక్తల ప్రతి ఫలాలతో పోలుస్తున్నాడు. క్రొత్త నిబంధనలో బాప్తిస్మమిచ్చే యోహాను ప్రవక్తల సాంప్ర దాయంలో తన వస్త్రధారణలో, తినేతిండిలో, ప్రకటించటంలో ఉన్నట్లు మత్త 3:1-12లో చూడవచ్చు.

అయితే, ప్రవక్తలు ఆదికాండం నుండి కూడ దర్శన మిస్తున్నా, సర్వసాధారణంగా యెషయా నుండి మలాకీ దాక ఉన్న ప్రవక్తల్నే మనం సాధారణంగా ప్రవక్తలను కొంటుంటాం. అంతకుముందు ఏలీయా, ఎలీషా, సమూయేలు మొదలైన వారు ప్రవక్తలుగా వ్యవహరించారని మరిచి పోకూడదు.

దేవుని నామమందు ఆయన సంగతులను బోధించే వారిని ప్రవక్తలనవచ్చు. అచ్చంగా రాబోవు సంగతులను బోధించు వారే కాదు. పాతనిబంధనకాలంలో వారిని నబీ (మహమ్మదీ యులు వాడేమాట) లంటారు. దర్శనము కలిగినవారు. జ్ఞానదృష్టిగలవారు, దైవజనులు, యెహోవా సేవకులు యెహోవా దూతలు అని ఆయా బిరుదులుండేవి. వీరు సన్యా సుల కూటములుగా కూడ ఉండేవారు. ప్రవక్తలకు దేవుని పిలుపు ప్రత్యేకరీతిలో వచ్చేది. మండుతున్న పొద ద్వారా మోషే (నిర్గ. 3:1-4:17); బాల్యమునందే సమూయేలు (1సమూ. 3:1-15). అడవిలో ఉండగా ఆమోసు (1రాజు. 19:19,20) ఆలయంలో ఉండగా యెషయా (యెష. 6), అలా ప్రవక్తల పిలుపులు బహు చోద్యమైనవి. వారు పిలువ బడినప్పుడే వారికి విశేష శక్తి కలిగేది.

ప్రవక్తల జీవిత శైలి కూడ ఆశ్చర్యకరంగా ఉండేది. ఏలీయా, యోహానులు కంబళి గుడ్డలు, తోలుదట్టీలు ధరించి లౌకిక సౌఖ్యాలను త్యజించిన వారైయుండిరి. గోనెపట్టలు కట్టుకొనే వారు. అడవుల్లో దొరికే తేనె, మిడుతలు, పండ్లు వారికాహార పదార్థాలు. వారి పోషణార్థం దానధర్మాలిచ్చేవారు (1సమూ. 9:8).

ప్రవక్తలు కేవలం ముఖప్రీతి బోధలు చేసేవారు కాదు. మత భ్రష్టులైన ప్రజల్ని, రాజుల్ని, యాజకుల్ని సహితం ఖండించి సన్మార్గాన్ని తెలియజేసేవారు. ప్రధానంగా వారు నీతి బోధకులు. రాజుల దగ్గరనున్న ప్రవక్తలు వారి చర్యలను వ్రాశారు (1దిన. 29:29, 2దిన. 9:29మొ॥). వీటిని మనం చరిత్ర గ్రంథాలుగా ఎంచినా హెబ్రీ బైబిలులో ఇవి పూర్వ ప్రవక్తలు అనే పేరుతో ఉండేవి. అట్టి పాత నిబంధన ప్రవక్త లతో క్రొత్త నిబంధనలోని యేసు శిష్యులైన బోధకులు సరి పోల్చబడ్డారు.

పూర్వ ప్రవక్తల శ్రమలు బైబుల్లో కొన్నింటిని చూడవచ్చు: 1రాజు. 18:4- యెజెబెలు యెహోవా ప్రవక్తలను నిర్మూలము చేయుచుండెను, 1రాజు. 22:8లో, రాజైన యెహోషాపాతు, మికాయా ప్రవక్త తనను గురించి కీడే ప్రకటించును గనుక తనకు ద్వేషముగలదంటాడు. యిర్మీ. 12:9-11లో, తన ప్రవ చనాలవల్ల తన స్వాస్థ్యాన్ని పోగొట్టుకొని ఏకాకి కావాల్సి వస్తుందని రోదిస్తాడు. 1రాజు. 22:24-28లో మీకాయా చెంపదెబ్బ తింటాడు. బందీ గృహములో ఉంచబడుతాడు, 'కష్టమైన' అన్నము నీళ్ళు యియ్యబడతాడు. 2దిన. 36:16లో, ప్రవక్తల్ని ఎగతాళి చేశారు, వారి మాటల్ని తృణీకరించారు. హింసించారు. నెహె. 9:26లో, దేవుని తట్టు తిరుగమని చెప్పిన ప్రవక్తలను చంపి దేవునికి బహు విసుగు పుట్టిస్తారు. 2దిన. 24:20-22లో, యోవాషు రాజు ప్రవక్త చేసిన మేలును మరచి అతని కుమారుణ్ణి చంపిస్తాడు.

అంటే యేసు పాతనిబంధననంతటిని క్షుణ్ణంగా అధ్య యనం చేసిన వాడు. దేవుని రాయబారులైన ప్రవక్తల్ని హింసిం చింది దేవుని ప్రతినిధులైన రాజులు, నాయకులే. అదే విష యాన్ని మత్త. 23:29-32లో అయ్యో, వేషధారులైన శాస్త్రు లారా, మీరు ప్రవక్తల సమాధులు కట్టించుచు, నీతిమంతుల గోరీలను శృంగారించుచు.... అంటూ, మీరు ప్రవక్తలను చంపిన వారి కుమారులై యున్నారని అంటాడు. 'మీరు మీ

పితరుల పరిమాణము పూర్తిచేయుడి' (వ.32) అని తనకు రానున్న సిలువ మరణం విషయాన్ని ప్రవచిస్తాడు.

కనుక, దేవుని సేవకులైన వారికి నానావిధాలైన శ్రమ లుంటాయి, చిత్రహింస చేస్తుంటే నవ్వగల్గేదెలా? బెత్తాలతో కొట్టి చెరసాలలో వేస్తే కీర్తనలు పాడుతూ ఆనందించేదెలా! ఎంత విడ్డూరం, ఎంత అసహజం! ఎంతటి క్రొత్తకోణం.

ఈ హింసాకాండ పూర్వకాల ప్రవక్తలదేకాదు. క్రీస్తును వెంబ డించిన వారికెల్లరకు కలుగబోయేదని ప్రవచనాత్మకంగా చెప్పబడింది. మరలా ఎప్పుడో రెండవరాకడ సమయంలో అవిధేయులకు, దేవుని నమ్మని వారికి శ్రమలుంటాయని మనలో కొంతమంది స్వనీతిపరులైన క్రైస్తవులు విర్రవీగు తుంటారు. యేసు ప్రస్తావించే శ్రమలు ఆయనను విశ్వసించే సత్ క్రైస్తవులకు, ఆయన నామం పేరట వచ్చేవనేది మనం గ్రహించాలి.

అది అపొస్తలుల మొదలు, మొదటి 300సం॥ల క్రైస్తవ సంఘ చరిత్రలో రోమా సామ్రాజ్యాధీశుల చేత అలలు అలలుగా హింసా కాండలు చెలరేగాయి.

1వ హింస నీరో చక్రవర్తి క్రీ.శ.54-68
2వ హింస డొమినియన్ చక్రవర్తి క్రీ.శ. 81-96
3వ హింస ట్రాజన్ చక్రవర్తి క్రీ.శ. 98-117
ఆదియన్ చక్రవర్తి క్రీ.శ. 117-138
ఆంటోనియస్ పయస్ కీ.శ.138-161
4వ హింస మార్కస్ ఔరెలియస్ ఆంటోనినస్ క్రీ.శ.162-180
5వ హింస లూసియన్ సెప్టిమస్ సేవరసే క్రీ.శ.193-211
6వ హింస మాగ్జిమస్ చక్రవర్తి క్రీ.శ.164-238
7వ హింస తెసియన్ చక్రవర్తి క్రీ.శ. 249-215
8వ హింస వెలేరియన్ చక్రవర్తి క్రీ.శ. 253-260
9వ హింస అవేరియన్ చక్రవర్తి క్రీ.శ.270-275
10వ హింస దయోక్లేషియన్ చక్రవర్తి క్రీ.శ. 284-305

ఇవికాక, ప్రతి శతాబ్దంలో, ఆయా దేశాల్లో క్రైస్తవులకు వచ్చిన హింసలు చెప్పనలవి కానివి, బహుశ మనమిప్పుడు ఎంతో నెమ్మది కాలంలో ఉన్నట్లు, క్రీస్తును వెంబడించటంవల్ల అమెరికావంటి దేశాల విరాళాల వల్ల వచ్చే సిరిసంపదలలో తులతూగటమనేది సగటు క్రైస్తవుని ఆశాభావంగా కనిపి స్తుంది. గుడులు, గోపురాల్లో ప్రార్థనలూ, హల్లెలూయా నినాదా లతో దద్దరిల్లే ఆనందమయ జీవితమనేది మన సాధా రణ అవగాహన. అయితే, యేసు యిహ లోకంలో యిలాంటి ఆనందాన్ని గురించికాదు చెప్పింది. అనుక్షణం ఆత్మ సంబంధ మైన, వాయు సంబంధమైన పోరాటాల్లో పశ్చాత్తాపంతో అగ్నిలో కాల్చబడి సువర్ణంగా పరిశుభ్రం కావాల్సిన జీవిత యాత్ర క్రైస్తవ యాత్ర, కనుకనే, బాహ్యమైనవైనా, అంతరంగిక మైనవైనా ఎంతటి హింసనైనా భరించి సంతోషించి, ఆనందిం చమనేది క్రీస్తు బోధ. మన ఫలం పరలోకంలోనిది. శ్రమల్లో ఆనందించకల్గటం భూలోకంలో కూడ పరలోక ఫలాన్ని చవి చూడగల్గుతాం!

## బైబిల్ పద వినోదము-3 జవాబులు

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| హే | బె | లు | స | సా | ఝ | కో | బ | స | భ | చం | ద | నో | ళీ | కా |
| క | ది | గు | లు | ర | ల | ప | పే | న్ని | రిం | పు | నే | ద | దు | వ |
| ర | వాం | ఛ | గ | ము | నై | ము | రు | ధి | ప | ట | ల | అ | య | లి |
| స | త్క్రి | య | గీ | ప్ర | దే | శ | ము | అ | లే | వీ | కి | ర్ప | దే | అ |
| వె | లి | వే | యు | ట | జ | ర | క్త | ము | నం | తూ | రి | ణ | శ | ఖి |
| పా | న | పొ | శ | గ | ర్భ | వ | తి | వు | త | ర్పు | మ్మ | నీ | ము | ని |
| ప | మ | ల | డ | ఆ | సే | ద్య | ము | ల | ట | ది | ది | స్వ | ర | ము |
| ము | తు | ము | దా | పొం | చి | యుం | డు | ట | ట్టు | క్కు | శ | గి | తి | ది |
| అ | షే | ట | మొ | గు | రు | తు | బీ | ఛ | పె | వ | దే | కు | మె | లె |
| మం | సూ | య | ర | స | మి | క్కి | లి | ఆ | క్ష్య | బి | జ | రీ | రి | అ |
| ట | ద | య | ము | వా | డి | పం | తొ | న | ల | శి | క్ష | శి | ష | దో |
| ఏ | లు | ట | ప | కి | ట | తి | లు | డ | త | కా | పు | ర | ము | బి |
| ద | త | స | శా | ట | అ | మి | చూ | దం | త్ర | ఈ | రా | దు | అ | ను |
| చి | న్న | బు | చ్చు | కొ | ను | ట | లు | తి | వా | సం | పా | ద | న | యీ |
| గొ | ట్టె | ల | కా | ప | రి | కై | ఖ | ప్ర | ము | హ | నో | కు | శీ | క |

### జవాబులు పంపినవారు :

1. జి. కమలాకర్-ఒంగోలు, 2. ప్రవీణకుమారి-ఉదయగిరి 3. సత్యశైలజ-బొమ్మూరు, 4. బి. ప్రేమలత- నెల్లూరు, 5. వై. సంధ్యారాణి-ఒంగోలు, 6. సి. హెచ్. పరిశుద్ధం- ఒంగోలు, 7. బి. రేచల్-ఏలూరు 8. కె. ప్రభాకర్-వెంకటగిరి, 9. డి. సాల్మన్‌రాజు-నంద్యాల, 10. పి. ప్రభుకుమార్- ఒంగోలు, 11. డి. శ్యాంసిన్హ-బాపట్ల, 12. బి. సరోజిని- గుంతకల్లు, 13.సిహెచ్. స్వయంప్రభ-చిలకలూరిపేట,14. కె. సూర్యతేజ -వనపర్తి, 15. మేరిపవిత్ర-మంచిర్యాల, 16. బి. నెహెమ్యా -చిన్నగంజాం, 17. పి. సుజాతస్వామి- శ్రీకాకుళం, 18. పి. విజయకుమారి- ఒంగోలు, 19. కె. బెంజిమెన్-విజయ వాడ, 20. జి. విజయలక్ష్మీ- దొడ్డదేవరపాడు, 21. జి. ఏంజల్ పౌలాస్-ఒంగోలు, 22. ఎన్. క్రిష్టియానమ్మ-నంది కొట్కూరు, 23. పి. నీలిమ రాజారత్నం- ఉయ్యూరు, 24. జి. దేవదాసు-నంద్యాల, 25. వి. రత్నమ్మ- హైదరాబాద్.

# జీవాహారము నేనే

హన్నాకృప పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తునందు మీకందరికి నా ఈ వందనములు.

జీవాహారమును నేనే" అని ప్రభువైన యేసు చెప్పెను. కపెర్నహోములో ఆయన కొరకు వెదకిన వారితో ఆయన ఇది చెప్పెను. ప్రభువు వారికి ఆహారమిస్తాడని వారు ఆపేక్షించిరి. ప్రభువు వారికిలా చెప్పెను, "జీవాహారమును నేనే". దీనర్థమేమనగా ఆయన జీవాహారము నిచ్చువాడు మాత్రమేగాక ఆయనే జీవాహారమైయున్నాడు. క్రీస్తు కేవలం ఇచ్చువాడు మాత్రమే కాదుగాని దేవుని బహుమానము కూడా అయ్యున్నాడు. బైబిల్ ఆహారమనగా సంతృప్తి. దేవుని పిల్లలు ముందుకు వెళ్ళుటకు శక్తిని కలిగియున్నారా లేదా అనునది వారు అంతరంగికముగా సంతృప్తి చెందారా లేదా అనుదానిపై ఆధారపడి యుండును. నేడు మనము అంతరంగికముగా సంతృప్తిని కలిగియుంటే, మనము శక్తిని కలిగియున్నాము. గాలి లేని టైర్ లాగా ఖాళీ తనమును మనము స్పృశిస్తే, మనలను ఎవ్వరూ లాక్కొని వెళ్ళలేరు. అలా అని మనము జీవమును కలిగిలేమని కాదుకాని, శక్తిలేని జీవము ఉండొచ్చు. ఆత్మ సంతృప్తి మనకు శక్తినిస్తుంది. దేవుని పిల్లల ఆహార మేమిటి? ఆహారమనగా ఒక గంట ప్రార్థన లేదా ఒక గంట బైబిల్ చదువుటే అని చాలా మంది క్రైస్తవులు అనుకుంటారు. ప్రభువైన యేసు క్రీస్తే ఆహారమైయున్నాడని వారు గ్రహించరు. కొంతమంది దేవుని చేత తాకబడినప్పుడు, వారు దేవుని యెదుట భయముతో జీవించెదరు. వారు ప్రభువును భుజిస్తారు. నిజమైన రీతిలో మనమెప్పుడు జీవమును తాకినను, వెంటనే మనము అంతరంగికమంగా సొమ్మసిల్లిపోతాము. మానవులు సంవత్సరము అంత తీరిక లేకుండా పరిగెత్తుతూ పని చేస్తుంటారు, ఎంత అంటే వారి ప్రాణమంతయు ఎండి పోతుంది. అప్పుడు వారికి (ఆత్మలో) ఆకలి తెలుస్తుంది. ఆత్మీయ పురోగతి కోసము ఏదో ఒక ప్రదేశమునకు వెళ్ళాలని ఆశిస్తుంటారు. అది సమస్యకు పరిష్కారం కాదు. ఎందుకంటే ప్రభువైన యేసు తన ప్రయాణముచేత అలసిపోయి యాకోబు బావి ప్రక్కన కూర్చుండెను. కొంత ఆహారమును కొనుక్కొని వచ్చుటకు శిష్యులు పట్టణములోనికి వెళ్ళిరి. ప్రభువైన యేసు కూడా ఆకలిగొనెనని ఇది చూపిస్తున్నది. బావినోద్ద సమరయ స్త్రీని ఆయన కలుసుకొనెను. ప్రభువు ఆమెతో మాట్లాడి, ఆమెకు రక్షించుట దేవుని చిత్తమై యుండెను. ప్రభువు దేవుని చిత్తమును నెరవేర్చెను. వారు కొనిన ఆహారముతో శిష్యులు తిరిగి వచ్చినప్పుడు, తినమని వారు ప్రభువును ఆహ్వానించిరి. కాని ప్రభువు ఇలా చెప్పెను. 'భుజించుటకు మీకు తెలియని ఆహారము నాకు ఉన్నదని వారితో చెప్పెను" (యోహాను 4:32). ఆయన తినుటకు వేరెవరో ఏదో ఇచ్చిరని శిష్యులు తలంచిరి. కాని ప్రభువు శిష్యులతో ఇలా చెప్పను. "నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుద ముట్టించుటయు నాకు ఆహారమై యున్నది" (యోహాను 4: 34). దేవుని చిత్తములో ఉన్న పని చేసినప్పుడు మనము ఆత్మతో నింపబడుతాము. దేవుని చిత్తమునకు బయటనున్న ఏ పనిలోనైనా మనము ఎంత ఎక్కువగా పాలొందితే, అంత ఎక్కువ ఆకలిగొంటాము. మనము సంతృప్తి చెందుటకుగాను మనము దేవుని చిత్తమును వెంబడించాలి. క్రీస్తే మన ఆహారమైయున్నాడని మనం గ్రహించాలి. మనం ఆంతర్యంలో వాక్యమును మరియు బలమును, శక్తినీ కలిగియుంటే, మనము దేవుని చిత్తములో పని చేసిన ప్రతిసారీ మనము ప్రభువును తాకుతాము. తుదకు, మనము పని ముగించిన తరువాత మనము ఏ ఖాళీని స్పృశించము. దానికి బదులు, మనము ఒక పెద్ద భోజనమును (క్రీస్తును) తినియున్నామని మరియు నిండుగా స్పృశించెదము. విశ్రాంతి, సందేశములు వినుటపై, లేదా ఆత్మీయ కూటములపై ఆధారపడునని మనము అనుకుంటే అది తప్పు. ప్రభువు మనలో ఏమి చేయాలను కుంటున్నాడో, అది చేయుటకు మనము అనుమతించి నప్పుడు, ఆహారము వచ్చును. ప్రభువు మనలో ఉన్నాడు అని గ్రహించుము. మనకు ఒక భారమును ఇచ్చునది ప్రభువే, మరియు భారమును దించిన వెంటనే ఆంతర్యములో సంతృప్తిని, నిండుతనమును స్పృశించెదము. గనుక సహోదరీ సహోదరులారా (క్రీస్తును) తినుటకు ప్రతి ఒక్కరికి ఆస్కార మున్నది. మరియు మనము ప్రతిదినము తినుటకు, సంతృప్తి చెందుటకు అవకాశమును కలిగియున్నాము. యేసు క్రీస్తే మన జీవాహారమైయున్నాడు. ఆయన జీవమును తాకి నిత్యజీవమును పొందుకొండి. ఆమేన్.

**–ఇట్లు డా॥ సుష్మ ప్రశాంత్, నెల్లూరు**

# తగ్గించుకుంటే హెచ్చింపబడతాము

**"మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండ గోరునో వాడు మీ దాసుడై యుండవలెను" (మత్తయి 20:26,27).** యేసుప్రభువు ఈ లోకంలో ఉన్నప్పుడు చేసిన బోధలు, చెప్పిన ఉపదేశములన్నీ ఆయన ఒక మనిషిగా ఈ లోకంలో ఆచరించి చెప్పినవే. అంటే అవి అసాధ్యమైనవి కావు. యేసు ప్రభువు ఏం చెప్పినా అది మనుష్యులకు ఉపయోగకరంగాను, సంతోష సమాధానాలతో జీవించడానికి తోడ్పడేవిగాను ఉంటాయి. మిమ్మును మీరు తగ్గించుకొని జీవించండి అని యేసు చెప్పింది మనుష్యుల మధ్య సఖ్యత కోసమే. అయితే మనుష్యులు తాము ఇతరుల కంటే గొప్పగా ఉండాలన్న తలంపుతో యేసు చెప్పిన బోధలు ఆచరించటం చాలా కష్టంగా భావిస్తారు. యేసుప్రభువును ప్రేమిస్తున్నామని చెప్పుకొనే వారు, చర్చి కార్యక్రమాల్లో విధిగా పాల్గొంటూ తాము భక్తిపరులుగా కనబడేవాళ్ళు యేసుప్రభువు చెప్పింది చెప్పినట్లుగా తూ.చ. తప్పకుండా పాటించరు. తమ్మును తాము హెచ్చించుకొనే వారెవరూ దేవున్ని ప్రేమించలేరు. ఒక మనిషి ఎలా ఉండాలని దేవుడు కోరుకుంటాడో అలా ఉండకుండా మనం ఎంత భక్తి ప్రదర్శించినా దండగే. *"విరిగిన మనస్సే దేవునికిష్టమైన బలులు దేవా, విరిగి నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు" (కీర్తనలు 51:17).* విరిగి నలిగిన హృదయము లేకుండా ఎవరూ దేవున్ని మెప్పించలేరు. గొప్పవాడుగా ఉండాలనుకునే వాళ్ళెవ్వరూ దాసులుగా ఉండటానికి ఇష్టపడరు. తమను తాము హెచ్చించుకొనే వారు ఇతరులపై ఆధిపత్యాన్ని కోరుకుంటారు. అలాంటి వారు ఇతరులతో సఖ్యత కోరుకోరు. కాబట్టి 'నిన్నువలె పొరుగు వానిని ప్రేమించు' అన్న వాక్యాన్ని పాటించలేరు. మనుష్యుల నుండి ఘనత కోరుకొనేవారు ఎవరైనా ఉన్నత స్థితిలో ఉండాలని కోరుకుంటారు. ఏ మనిషైనా తనను అందరూ గౌరవించాలని తపనపడుతుంటాడు. అలాంటి స్థితి రావాలంటే తను ఉన్నతస్థితిని సంపాదించుకోవాలి. ఆడంబరాలు, ఆర్భాటాలు ఉంటే తప్ప తనను ఎవరూ గౌరవించరు అనిభావిస్తాడు. మనచుట్టూ ఉండేవారిని గమనిస్తే ఇలాంటి ధోరణి ప్రతిఒక్కరిలో కనిపిస్తుంది. ఉదాహరణకు మంచి సూటు, బూటు వేసుకొని కారులో వచ్చిన వ్యక్తికి ఇచ్చే గౌరవం మాసిన బట్టలు వేసుకొని, సైకిలుపై వచ్చిన వ్యక్తికి ఇవ్వరు. పెద్ద మేడలో జీవించే వ్యక్తికి ఉన్న గౌరవం గుడిసెలో జీవించే వ్యక్తికి ఉండదు. ఇలా మనం జీవించే విధానాన్నిబట్టి సమాజంలో మనుష్యుల ద్వారా ఘనత, గౌరవం లభిస్తాయి. అంటే ఇతరుల వలన గౌరవం పొందాలంటే ఒక హోదా ఉండాలి. ఇది మనుష్యుల వలన కలిగే గౌరవం. ఆ ఘనతకోసం, గౌరవం కోసం మనుష్యులు ఎంతో తాపత్రయపడతారు. ఈ విషయంలో దేవుని ప్రమేయం ఏమీ ఉండదు. దేవుడు మనుష్యులకు ఇచ్చిన స్వేచ్ఛని తమకు అనుకూలమైన రీతిలో మలుచుకుంటుంటారు. ఇలాంటి వారికి దేవుని దగ్గర గౌరవం ఉండదు. దేవుని వలన తగ్గింపబడతారు. మనం దేవుని ద్వారా హెచ్చింపబడాలన్నా, తగ్గింపబడాలన్న ఈ లోకంలో మనం మనుష్యుల నుండి ఏమి కోరుకుంటున్నామన్న దానినిబట్టి ఉంటుంది. *"దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి" (1పేతురు 5:6).* మరి నీవు దేవుని నుండి ఏమి కోరుకుంటున్నావు? తగ్గింపా? హెచ్చింపా? నిన్ను నీవు తగ్గించుకొని జీవిస్తే దేవునిచే హెచ్చింపబడతావు. అందుకు నీవు సిద్ధమా?

**సండేస్కూల్/V.B.S. బుక్స్**
**మరియు గేమ్స్ కొరకు**
**ఫోన్: 9440217726**

# భవిష్యత్ గురించి భయపడవద్దు

**“రేపటిని గూర్చి చింతింపకుడి రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును; ఏనాటి కీడు ఆనాటికి చాలును” (మత్తయి 6:34).** ప్రతి మనిషిని భయపెట్టేది భవిష్యత్తు. భవిష్యత్తు మొత్తం పూలపాన్పులా ఉండాలని అందరూ కోరుకుంటారు. బంగారు భవిష్యత్తు కోసం రకరకాల ప్రణాళికలు వేసుకుంటారు. చదువుకున్నవారు ఒక మంచి ఉద్యోగం సంపాదించాలని, డబ్బున్నవాళ్ళు ఏదైనా వ్యాపారం చేయాలని, పేదవాళ్ళు డబ్బు దాచుకోవాలని, ఇలా రకరకాల భవిష్యత్ ప్రణాళికలు ప్రతి ఒక్కరికీ ఉంటాయి. ప్రతిఒక్కరూ భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని వారి అవసరాల కోసం డబ్బు దాచుకోవడం, ఆస్తులు కూడబెట్టుకోవడం పరిపాటి అయ్యింది. భవిష్యత్ అనేది దేవునికి సంబంధించినది. రేపటిని గురించి చింతించవద్దని దేవుడు చెప్పినా మనం చింతిస్తూనే ఉంటాము. అందుకు కారణం దేవున్ని హృదయపూర్వకంగా నమ్మలేక పోవడమే. ఏనాటి కీడు ఆనాటికి చాలును యేసుప్రభువు చెప్పింది, ఈ రోజు ఏడుపు ఈ రోజుకి చాలు. మళ్ళీ రేపటి గురించి కూడా ఎందుకు ఏడ్వడం అని. రేపు ఏం జరుగు తుందో ఎవరూ చెప్పలేరు. రేపటి దాకా అవసరం లేదు. ఈ రోజు రాబోయే గంట కూడా భవిష్యత్తే. ఈ గంట గడిచి తరువాతి గంటలో ఏం జరుగుతుందో తెలీదు. యాకోబు 4:14లో *“రేపేమి సంభవించునో మీకు తెలియదు”* అని వ్రాయబడింది. అయినాసరే, భవిష్యత్ గురించిన భయము, చింత మనిషిని వెంటాడుతూనే ఉంటాయి. ఒక మనిషి తన జీవితకాలంలో శాయశక్తులా కష్టపడి పనిచేసే కాలం నలభై సంవత్సరాలు. అంటే సగటున ఇరవై సంవత్సరాల ప్రాయం మొదలు కొని అరవై సంవత్సరాలు వచ్చే వరకు మనిషి కష్ట పడుతూనే వుంటాడు. దేవుడు కొన్ని లక్షలమంది ఇశ్రాయేలీ యులని అరణ్యంలో నడిపించిన కాలం నలభై సంవత్సరాలు. ఈ నలభై సంవత్సరాలు వాళ్ళు ఏమి కష్టపడలేదు, పంటలు పండించలేదు, డబ్బు సంపాదించలేదు. వాళ్ళ బట్ట చినగలేదు, కాలు వాయలేదు. నలభై సంవత్సరాలు దేవుడు వారిని పోషించాడు. వాళ్ళు ఏది అడిగితే అది దేవుడు వారికిచ్చాడు. అయితే వారిలో అవిధేయులైన వారు, అవిశ్వాసులు అరణ్యములోనే చనిపోయారు. దేవుడు ఇశ్రాయేలీయులకు చేసిన వాగ్ధానాన్నిబట్టి వారికి ఇష్టమున్నా లేకపోయినా వారిని ఐగుప్తు నుండి కనానుకు నడిపించాడు. ఇప్పుడు కూడా దేవుడు ప్రతి ఒక్కరిని నడిపించడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటాడు. అయితే మనిషి ముందుగా దేవున్ని గుర్తించాలి. తన జీవితంపై దేవుని యొక్క అజమాయిషీని స్వచ్ఛందంగా అంగీకరించాలి. ఎవరైతే వారి భవిష్యత్తును దేవుని చేతిలో పెడతారో వారిని దేవుడు సరైన దారిలో నడిపిస్తాడు. కీర్తనలు 55:22లో *“నీ భారము యెహోవా మీద మోపుము ఆయనే నిన్ను ఆదుకొనును”* అన్న వాక్యాన్ని నమ్మిన వాళ్ళు దేవుని మీద ఆధార పడతారు. కాబట్టి భవిష్యత్తుని గురించిన చింత వారికి ఉండదు. మత్తయి 11:28లో *“ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును”* అని యేసుప్రభువు ఇచ్చిన పిలుపును నమ్మి దేవుని మీద భారము వేస్తారు. దేవున్ని నమ్మని వాళ్ళు తమ భవిష్యత్తు గురించి భయపడుతూనే ఉంటారు. దేవున్ని నమ్మి నీ భారము ఆయన మీద వేసి నీ భవిష్యత్తును ఆయన చేతిలో పెట్టడానికి నీవు సిద్ధమా?


**గమనిక**

**దయచేసి పత్రిక కొరకు మీరు పంపించే చందా మనియార్డర్ ద్వారా పంపదలుచుకుంటే ఈ క్రింద అడ్రసుకు పంపగలరు.**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర,**
**ఎడిటర్, హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రిక**
**6వ లైను, క్లౌపేట, ఒంగోలు–523001**
**ప్రకాశం జిల్లా, ఫోన్: 9440217726**

# నా కుటుంబము



**భార్య, భర్త, పిల్లలు కలిసి ఒకే చోట ఉంటే దానిని కుటుంబము అంటారు. పిల్లలు ఉన్నా లేకపోయినా భార్యా భర్తలు కలిసి జీవిస్తున్నా కుటుంబమనే అంటారు. కుటుంబ వ్యవస్థ అనేది దేవుని ప్రణాళికలో భాగమే. కుటుంబ వ్యవస్థలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుంది.**

అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును ప్రార్థనలో నడిపించినట్లు ఒక్కగానొక్క కుమారుడిని దేవుని చిత్తానికి లోబరచినట్లు రాజకుమారునివంటి ఇస్సాకు తండ్రికి లోబడి తండ్రి నిర్ణయించిన పిల్లను వివాహమాడినట్లు చూస్తాము. అలా ఇస్సాకును పెంచాడు. అయితే ఇస్సాకు తన తండ్రి తనను పెంచిన విధంగా తన పెద్దకుమారుని పెంచనందువల్ల ఎటువంటి పరిణామాలను ఎదుర్కొనవలసి వచ్చిందో గమనించారా?!

అయితే యాకోబు తన ప్రియ కుమారుడైన యోసేపును పద్దెనిమిది సంవత్సరాల వయస్సు వచ్చే వరకు దేవునితో పెంచినందువలన యోసేపు పోతీఫరు భార్యతో "నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందును?" అంటాడు.

సమూయేలును తన తల్లి ఎలా దేవునిలో పెంచిందో మనకు తెలుసు. కనిష్ఠుడైన దావీదును అతని తల్లి ఎలా పెంచిందో కీర్తనల గ్రంథంలో రెండుసార్లు చెప్పబడింది. కాబట్టి కుటుంబము యొక్క శాంతి సమాధానములు, నెమ్మది ఆ యింటి యజమానుని మీద, యజమానురాలి మీద ఆధారపడి ఉంటుంది. ఈ లోకంలో దేవుడు ఎవరిని చెడ్డవారిగా పుట్టించలేదు. కేవలం తల్లిదండ్రుల పెంపకంలోనే బిడ్డలు మంచివారుగా గాని, చెడ్డవారుగాగాని తీర్చబడతారు.

నా చిన్నతనంలో ఓ రిటైర్డ్ పోలీసు ఆఫీసరుగారు నివశించారు. వారికి చాలామంది పిల్లలు ఉన్నారు. అందరూ యోగ్యులుగా ఉండేవారు. కాని అందరికంటే జ్యేష్ఠుడు అయోగ్యంగా తిరుగుతుండే వాడు. ఆ ఇంటి యజమానురాలే అందుకు కారణం అని అర్థమయ్యింది. ఆ విషయం వారిని అడిగితే, 'మేము దేవునిలో లేనప్పుడు వాడు పుట్టాడు. వాడిని మేము పట్టించుకోలేదు. అయితే మేము ప్రభువులోనికి వచ్చిన తర్వాత పుట్టిన పిల్లలు ప్రభువులో పెరిగారు' అని చెప్పింది. అప్పుడు నేను చిన్నవాడిని.

ఇప్పుడైతే 'ప్రభువును మీ జ్యేష్టునికై ప్రార్థించండి. అడుగుడి మీకివ్వబడును అని ప్రభువు వాగ్దానము మనకు ఉన్నది కదా! నా బిడ్డలనందరిని నీ సన్నిధిలో పెరుగనివ్వు అని పట్టుదలతో ప్రార్థించు' అని చెప్పేవాడిని. దేవునికి అసాధ్యమైనది ఏదైనా కలదా?

నాకు తెలిసిన ఓ సువార్తికుడు ఎంతో గొప్ప సేవ చేసి అనేకులను దేవుని వైపునకు త్రిప్పాడు. ఆయన వృద్ధుడైన తర్వాత తెలుసుకున్నాడు. తన కుటుంబసభ్యుల కొరకై ఆయన ప్రార్థించలేదని. అప్పటికి అంతా అయిపోయింది.

కాబట్టి మనం బిడ్డలలో చిన్నప్పుడే మంచి విత్తనం విత్తితే మంచి పందును కోస్తాము. కుటుంబం కొరకు ఎన్నో శ్రమలు పొంది ఇల్లు కట్టుకుంటాము, ఆస్తి సంపాదిస్తాము. కాని కీర్తనల గ్రంథంలో "నేను చిన్నవాడినైయుంటిని. ఇప్పుడు ముసలివాడనైయున్నాను. అయినను నీతిమంతుని పిల్లలు విడవబడుటగాని వారి సంతానం భిక్షమెత్తుటగాని నేను చూడలేదు" అని దావీదు కీర్తనలు 37వ అధ్యాయంలో అంటున్నాడు. యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుట బహుధైర్యము పుట్టించును. అట్టివాని పిల్లలకు ఆశ్రయ స్థానము కలదు. కనుక మన కుటుంబాన్ని మనం ప్రేమిస్తే, మనం యెహోవాయందు భయభక్తులు కలిగి, వారిని పెంచితే చాలు.

కుటుంబంలోని ఏ వ్యక్తి అయినా వయసుతో సంబంధం లేకుండా తన కుటుంబాన్ని బయట ప్రపంచానికి చూపిస్తాడు. యేసుప్రభువు ఈ లోకానికి వస్తూ సమాధానమును

తీసుకొని వచ్చాడు. ఆయన కిష్టులైన వారికి భూమి మీద సమాధానం. ఒక కుటుంబంలో ఒక్క వ్యక్తి ద్వారా ఆ కుటుంబం యొక్క సమాధానం మాయమౌతుంది. కనుక అసమాధానంగా ఉన్న వాని కొరకు కుటుంబంలోని వారందరు ప్రార్థిస్తే చాలు. ఎప్పుడైతే ఒక వ్యక్తి కొరకు మనం ప్రార్థించటం మొదలుపెడతామో, మనం అతనిని ప్రేమించడం మొదలుపెడతాము. ప్రేమకు ఉన్న బలమైన శక్తి ఆ వ్యక్తిని మార్చివేయగలదు. వారి సంతానపు వారు ఆశీర్వదింపబడుదురు. తమ సంతానపు వారిని ప్రేమించు వారందరు వారి దీవెన కొరకు దేవుని యెడల భయభక్తులు కలిగి యుంటారు. ఎట్లనగా యెహోవా 'అబ్రాహామును గూర్చి చెప్పినది అతనికి కలుగజేయునట్లు తన తరువాత తన పిల్లలును తన ఇంటివారును నీతి న్యాయములు జరిగించుచు, యెహోవా మార్గమును గైకొనుటకు అతడు వారికాజ్ఞాపించునట్లు నేను అతని ఎరిగి యున్నాననెను. కాబట్టి ఒక కుటుంబము యొక్క ఆర్థిక స్థితికంటే, ఆత్మీయస్థితికి ఆ కుటుంబ యజమాని, యజమానురాలు కారణము.

"నా కుమారుడా! నీ తండ్రి ఉపదేశము ఆలకించుము నీ తల్లి. చెప్పు బోధను త్రోసివేయకుము" అని సామెతలు గ్రంథ ప్రారంభములోనే హెచ్చరించారు. బిడ్డలు తల్లిదండ్రుల నోట నుండి వచ్చే మాటలు వినాలి, గ్రహించాలి. ఇది కుటుంబంలోని బిడ్డల కొరకే కదా! ఒక తండ్రి తన బిడ్డలకు ఎప్పుడైనా ఉపదేశము చేశాడా? ఒక తల్లి తన బిడ్డలకు బోధించిందా? అదేమంటే సమయం లేదు, తీరిక లేదు, వాళ్ళేమైనా చిన్నపిల్లలా? అంటారు. తల్లి, తండ్రి ఈ లోకంలో జీవించినంత కాలము బిడ్డలందరూ చిన్నపిల్లలే!

ఎంతోమంది సువార్తికులు, సువార్తికురాండ్రు, పాస్టర్లు ఊరంతా బోధిస్తారు కాని తమ ఇంట్లో తమ బిడ్డలకు బోధించరు. కారణం? ఇంట్లో వారి ప్రవర్తన బిడ్డలకు బోధించేటంత స్థాయిలో లేదు. నా ఇంట యథార్థ హృదయముతో నడచుకొందును అని కీర్తనలు 101:2లో వ్రాయబడింది. ఇంట్లో యథార్థుడైనవాడు బయట కూడ అలానే ఉంటాడు.

## చందాదారుల వివరములు

| | | |
|---|---|---|
| డా॥ బి. ప్రజ్వలిత్ రూబేన్, హన్మకొండ | (12-10-24) | 5000 |
| రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి | (15-01-24) | 5000 |
| మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా | (29-11-22) | 5000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (21-06-24) | 5000 |
| డా॥ క్రిస్టియన్ సిరప్ప, అనంతపూర్ | (06-07-24) | 3000 |
| యు. అనిత, సిరివెళ్ళ | (06-12-24) | 3000 |
| వై. సంధ్యారాణి, ఒంగోలు | (04-01-25) | 2000 |
| పి.వి.కెరోలిన్, గుంటూరు | (11-12-24) | 2000 |
| డా॥ సిహెచ్‌కె. సుష్మప్రశాంత్, నెల్లూరు | (22-01-24) | 1500 |
| జయ, గుంటూరు | (6-3-24) | 1500 |
| జి.మాణిక్యమ్మ అనంతపురం | (25-3-24) | 1000 |
| గంధం డేవిడ్ నీలకాంత్ (నెల్లూరు) | | 1000 |
| కె. రజిని, నరసరావుపేట | | 1000 |
| శ్రీమతి రూతు హోసన్న, కావలి | (09-11-24) | 1000 |
| జి. కమలాకర్, ఒంగోలు | (03-03-25) | 1000 |
| జి. జార్జిథామస్, దుగ్గిరాల | (12-03-25) | 500 |
| కె. ప్రకాశరావు, నరసరావుపేట | (14-01-25) | 500 |
| బి. నెహెమ్యా, చిన్నగంజాం | (25-12-24) | 500 |
| డి. నాగేశ్వరరావు, సంతరావూరు | (10-11-24) | 500 |
| కె. కమల్, మంచిర్యాల, తెలంగాణ | (14-10-24) | 500 |
| యం. విల్సన్, నెల్లూరు | (14-09-24) | 500 |
| కె. ఆదిలక్ష్మి, డిస్ట్రిక్ట్ లైబ్రరి, ఒంగోలు | (24-09-24) | 500 |
| కె. ఐజక్‌సుకుమార్, ఒంగోలు | (14-8-24) | 500 |
| ఆర్. దేవికుమారి, పర్చూరు | (20-5-24) | 500 |
| డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల | (13-12-23) | 500 |
| బి. పరంజ్యోతి, హైదరాబాద్ | (11-12-23) | 500 |
| మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ | (24-11-23) | 500 |
| కె. నైటింగేల్, నెల్లూరు | (11-11-23) | 500 |
| శాంతాగ్రేస్, మచిలీపట్నం | (6-1-23) | 500 |
| వి. కస్తూరి, భీమవరం | | 500 |
| పి.వి.రెడ్డి, ఒంగోలు | | 500 |
| ఎ. ప్రభుచరణ్-జగిత్యాల | (19-03-25) | 350 |
| పి. నీలిమారాజారత్నం, ఉయ్యూరు | 14-03-25) | 350 |
| యస్. గోపి, పార్వతిపురం | (17-12-24) | 350 |
| బి. రవికుమార్, హైదరాబాద్ | 20-11-24 | 350 |
| బి. జయరావు, బుచ్చిరెడ్డిపాలెం | (6-11-24) | 500 |
| కె. రాబర్ట్ ప్రభాకర్, ఉదయగిరి | (3-10-24) | 350 |
| వై. జోసఫ్, భీమవరం | (4-10-24) | 350 |
| జి. క్యాథరిన్, ఒంగోలు | (8-10-24) | 350 |
| వి. రత్నమ్మ, హైదరాబాద్ | (17-10-24) | 350 |
| టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు | (12-9-24) | 350 |
| కె. ఉదయకుమారి, కాకుమాను | (2-8-24) | 350 |
| జె. రాజేష్, ఒంగోలు | (6-7-24) | 350 |
| సి.హెచ్.స్వయంప్రభ, చిలకలూరిపేట | (18-3-24) | 350 |
| టి.యం. భగవాన్‌దాస్, కదిరి | (7-3-24) | 350 |
| కె. విజయకుమార్, ఒంగోలు | (1-3-24) | 350 |
| పి. దేవదానం, గుంటూరు | (24-2-24) | 300 |
| కె. రాయప్ప, పెదవడ్లమూడి | (5-8-23) | 350 |

చిన్నపిల్లల పేజి

# నీవు విత్తినదే కోస్తావు

లలిత చురుకైనది, తెలివిగలది, చక్కనిది. అంతేకాదు ఆమె మాట నేర్పరి కూడా. కానీ ఆమె నేర్పరితనం ఇతరులకు కాస్త ఇబ్బందిగా ఉండేది. ఎదుటివారు నొచ్చుకుంటే ఆనందించటం అలవాటుగా మారింది లలితకు. దానికి తోడు లలిత చుట్టూ ఉండే ఆమె స్నేహితులు కూడా ఆమె వాక్చాతుర్యాన్ని మెచ్చు కుంటుండంతో లలిత ఇంకాస్త రెచ్చిపోయేది. అలా క్రమంగా హేళనగా మాట్లాడటం లలిత ప్రవర్తనగా మారిపోయింది.

తరగతిలో క్రొత్తగా జాయినైన రవిని క్లాస్‌కి పరిచయం చేసుకోమంది టీచర్. రవి తనను తాను పరిచయం చేసుకుంటున్న సమయంలో అతనికి నాలుక మడతపడటం గమనించిన లలిత అతని పరిచయానికి ఓ గంట సమయం పడుతుందిలే అన్నది హేళనగా. స్కూల్‌కి దగ్గరలో ఉన్న బేకరి వద్దకు వెళ్ళి, డబ్బులు ఇచ్చి సాయంత్రం వెళ్ళేటప్పుడు పఫ్స్ తీసుకుంటాను అన్నది. అందుకు బేకరి అతను ఆశ్చర్యంగా సాయంత్రం తీసుకెళ్లడానికి డబ్బులు ఇప్పుడే ఇవ్వడం దేనికి? అన్నాడు ప్రశ్నార్థకంగా. నువ్వు ఈ భారీ శరీరంతో ఆర్డర్ తెచ్చేసరికి ఎలాగు సాయంత్రం అవుతుంది కదా అన్నది హేళనగా నవ్వుతూ. ఇలా ఎదుటివారి లోపాలను ఎత్తి చూపుతూ ఎగతాళి చేసేది లలిత. ఎదుటి వారు బాధపడుతున్నారు అన్న సంగతే పట్టించుకోకుండా ఇతరులను మాటలతో బాధపెట్టి నవ్వుకునేది.

లలిత ప్రవర్తన సరియైనది కాదని తల్లి చెప్పిన మాటలను లలిత పట్టించుకోకపోగా, "ఇట్స్ జస్ట్‌ఫర్ ఫన్ మమ్మీ టేక్ లైట్" అన్నది చాలా క్యాజువల్‌గా. అప్పుడు లలిత వాళ్ళ అమ్మమ్మ లలితతో మనం ఏ గింజలు నాటతామో ఆ ఫలాలే పొందుతాం, విత్తినదే కోస్తం గుర్తుంచుకో అన్నది. లలిత అమ్మమ్మ మాటలు ఖాతరు చేయక తన రూమ్‌లోకి వెళ్ళి పడుకుంది.

మరునాడు లలిత సడన్‌గా జబ్బు పడింది. తను బెడ్ మీద నుండి లేవలేక పోయేంత నీరసంగా ఉండటంతో ఆహారాన్ని తన బెడ్ వద్దకే తెప్పించుకొని తినసాగింది. కాలు కదపకుండా తినడం అలవాటు చేసుకున్న లలిత శరీరం క్రమక్రమంగా పెరగసాగింది. చివరికి ఆమె నడవలేనంత అంటే కాలు తీసి కాలు వేయలేనంత లావై పోయింది. ఆమె కొంచెమే తింటున్నప్పటికి ఆమె శరీరం మాత్రం ఊహించని రీతిలో పెరగసాగింది. డాక్టర్ వచ్చి పరీక్షించి వైద్యం చేసినప్పటికి పరిస్థితిలో పెద్దగా మార్పు లేదు. తన శరీరం తనకు చాలా భారంగా మారిపోయింది. తన ఇంట్లో పనివారు, తోబుట్టువులు బంధువులు తన రూపాన్నిబట్టి అవహేళనగా మాట్లాడటం మొదలుపెట్టారు. మొదటిసారి హేళన ఎంత బాధను కలిగిస్తుందో గ్రహింపు లోకి రాసాగింది లలితకు. అప్పుడు లలితకు అమ్మమ్మ చెప్పిన "విత్తినదే కోస్తావు" అనే మాటలు గుర్తుకు వచ్చాయి. చురుకైన తన మాటలతో ఇతరుల లోపాలను ఎత్తి చూపడం ద్వారా తాను ఎదుటివారిని ఎంత బాధపెట్టిందో గ్రహించింది లలిత. ఇక ఎన్నడు ఎవరిని హేళను చేయకూడదు, తన మాటలను పొదుపుగా వాడాలి అని నిశ్చయించుకుంది. ఎలాగైనా, ఎంత కష్టమైన తాను బాధపెట్టిన వారిని కలుసుకొని వారిని క్షమాపణ అడగాలి అని తీర్మానం చేసుకొని తన బెడ్ మీద నుండి కాలు నేలమోపి నిలబడుటకు ప్రయత్నించసాగింది లలిత. ఇంతలో 'లలితా లే బారెడు ప్రొద్దెకింది, ఆదివారమైనంత మాత్రాన ఇంత లేటుగానా లేచేది? లే, చర్చికి వెళ్ళాలి కదా! లేట్ అయితే డాడీ కోప్పడతారు' అన్నది తల్లి.

ఆ మాటలకు ఉలిక్కి పడి లేచిన లలిత తన శరీరాన్ని తడివి చూసుకొని, తను అనుభవించినది కల అని గ్రహిం చింది కానీ తను కలలో తీసుకున్న నిర్ణయాన్ని మాత్రం జీవితంలో అమలుపరచి తన జీవితాన్ని మార్చుకొని మంచి పేరు సంపాదించుకున్నది.

## కొడవటికంటిగారి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | రూ. 40 |
| 2. | జప్పత్వనేహు | రూ. 250 |
| 3. | అపొస్తలుడు | రూ. 250 |
| 4. | నా చిత్తానుసారుడు | రూ. 250 |
| 5. | మిక్కిలి సాత్వికుడు | రూ. 150 |
| 6. | విశ్వాసంలో ఓ మెట్టు | రూ. 60 |
| 7. | విశ్వాసంలో మరో మెట్టు | రూ. 65 |
| 8. | తోటలో పనివాడు | రూ. 20 |
| 9. | గోత్రకర్త (యాకోబు) | రూ. 50 |
| 10. | నా కుటుంబము | రూ. 25 |
| 11. | నా దూత (బాప్తిస్మమిచ్చు యోహాను) | రూ. 50 |
| 12. | నా కుమారి (రూతు) | రూ. 60 |
| 13. | నా స్నేహితుడు | రూ. 50 |
| 14. | అంత్యదినములలోని యధార్థ ప్రవక్త | రూ. 50 |
| 15. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | రూ. 65 |
| 16. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | రూ. 65 |
| 17. | ప్రయాణంలో ఓ మజిలి | రూ. 65 |
| 18. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | రూ. 65 |
| 19. | సువార్తలలోని యేసుకథ | రూ. 75 |
| 20. | యేసుకథ రెండవ భాగం | రూ. 75 |
| 21. | యేసుకథ మూడవ భాగం | రూ. 75 |
| 22. | జీవనమంతయు | రూ. 40 |
| 23. | టాల్‌స్టాయ్ కథలు 1 భాగము | రూ. 65 |
| 24. | టాల్‌స్టాయ్ కథలు 2వ భాగము | రూ. 65 |
| 25. | ఓ చినుకునవుతా... | రూ. 30 |
| 26. | గుంట నుండి మింటికి | రూ. 50 |
| 27. | విశ్వాసము విజయము-1 | రూ. 70 |
| 28. | విశ్వాసము విజయము-2 | రూ. 70 |
| 29. | విశ్వాసము విజయము-3 | రూ. 70 |
| 30. | హదస్సా | రూ. 70 |

## సండేస్కూల్/ V.B.S. బుక్స్ & గేమ్స్

| | |
|---|---|
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-3 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-4 | రూ. 50/- |
| క్రిస్మస్ బహుమానం యాక్టివిటి బుక్ (స్టిక్కర్స్‌తో) | రూ. 80/- |
| క్రిస్మస్‌స్టోరి కలరింగ్ బుక్ (స్టిక్కర్స్‌తో) | రూ. 80/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-2 | రూ. 35/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-3 | రూ. 70/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-4 | రూ. 70/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-3 | రూ. 50/- |
| మార్గము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| ఆత్మఫలము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| బైబిల్‌బాలలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| ధన్యతలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 50/- |
| విధేయత యాక్టివిటీ బుక్ | రూ. 50/- |
| దేవునియందలి భయభక్తులు యాక్టివిటీ బుక్ | రూ. 50/- |
| ఆదాము యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| అబ్రాహాము యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| నోవహు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| దావీదు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| యాకోబు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| యోసేపు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| మోషే యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| యెహోషువ యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| సమ్సోను యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| గిద్యోను యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (ఒ.టి.) | రూ. 25/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (యన్.టి.) | రూ. 25/- |
| సండేస్కూల్ సాంగ్స్ బుక్ | రూ. 100/- |
| సండేస్కూల్ డైరి | రూ. 75/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-1 | రూ. 35/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-3 | రూ. 75/- |
| సండేస్కూల్ టీచర్స్ గైడ్ | రూ. 60/- |
| సంఘకాపరి-సండేస్కూల్ | రూ. 50/- |
| సండేస్కూల్ స్కిట్స్ | రూ. 50/- |
| సండేస్కూల్ మెమోరి వర్సెస్ బుక్ | రూ. 15/- |
| 52 బైబిల్ స్టోరీస్ | రూ. 75/- |
| సండేస్కూల్ స్టిక్కర్స్ (32 ప్యాక్) | రూ. 160/- |
| బైబిల్ ఇండెక్స్ గేమ్ | రూ. 350/- |
| బైబిల్ ఫ్యామిలి నేమ్స్ గేమ్ | రూ. 350/- |
| బైబిల్ నేమ్స్ గేమ్ | రూ. 450/- |
| బైబిల్ వర్సెస్ స్టార్ గేమ్ | రూ. 400/- |
| బైబిల్ నేమ్స్ ప్రిడిక్షన్ గేమ్ | రూ. 150/- |
| బైబిల్ క్విజ్ గేమ్ | రూ. 400/- |
| యానిమల్స్ అండ్ బర్డ్స్ ఇన్ బైబిల్ గేమ్ | రూ. 400/- |
| హెవెన్ అండ్ హెల్ మెమోరి వర్సెస్ గేమ్ | రూ. 550/- |

**బైబిల్ లిటరేచర్ మినిస్ట్రీ**
ఫోన్ : 9440217726

# బైబిల్ పద వినోదం - 04

## నోవహు

ఈ క్రింది పదాలను ప్రక్కనున్న అక్షరాలలో వెదకండి. పదాలు అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఉండవచ్చు, కానీ పదాలు ఒకదాని మీదగా ఇంకొకటి గుర్తించకూడదు. గుర్తించిన క్రింది పదమును (✓) టిక్ పెట్టండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| నో | ఖి | అ | బ | వీ | జి | ద్రా | క్షా | ర | స | ము | బి | కృ | జి | ఊ |
| వ | పెం | రా | లా | తు | జ్ఞా | ప | క | ము | ది | క | నా | ను | ప | హ |
| హు | టు | రా | త్కా | పె | ది | పా | వు | ర | ము | అ | ము | త్ర | వి | ప |
| బి | లు | తు | ర | యా | జీ | ళీ | వి | అ | ప | వి | త్ర | ము | చి | వ |
| మా | బీ | లి | ము | నీ | వ | నీ | తి | ప | రు | డు | కీ | గి | తి | ర్ష |
| లీ | ర్గ | అ | ర | లు | రా | ద | హ | న | బ | లి | ఖి | లు | సా | ము |
| అం | న | ము | ఖి | డు | సు | జ | ల | ప్ర | వా | హ | ము | ట్టు | ర | అ |
| త | స | వ్య | త | తు | లు | దీ | వి | వా | హ | ము | చీ | చె | క | అం |
| స్థు | వా | వ | ర | హి | శీ | చె | డు | త | న | ము | ము | వ | పు | త |
| లు | సు | సా | ము | ర | త | ళి | పో | తు | లు | అ | ర | లీ | ప్రూ | ము |
| నా | తూ | య | లు | దా | లం | ప | ర్వ | త | ము | లు | స్థి | ఓ | ను | నొ |
| శ | ము | ము | జి | నిం | పు | షే | చీ | ధ | న | స్సు | జి | కా | అ | చ్చు |
| న | లు | తీ | ఊ | ట | లు | డ | ము | జీ | హృ | ద | య | ము | కి | కొ |
| ము | ని | బం | ధ | న | ఓ | బ | లి | పీ | ఠ | ము | గి | హో | ది | ను |
| సం | తా | ప | ము | రి | ఆ | హో | ర | ము | మే | ఘ | ము | రి | ము | ట |

పేరు...................................... గ్రామము......................................

అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు......................................

**'బైబిలు పద వినోదము-04'** పూర్తి చేసిన తర్వాత ఈ పేజీని ఫోటో తీసి అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు వ్రాసి 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా పంపగలరు లేదా ఈ పేజీని జెరాక్స్ తీసి **15వ తేదీలోగా** మా అడ్రసుకు పంపగలరు. సీరియల్ నంబరు వేయకుండా పంపిస్తే, వారి పేరు ప్రచురింపబడదు.

| | | | | |
|---|---|---|---|---|
| నోవహు | షేము | అంతస్థులు | ఓలీవచెట్టు | ఊహ |
| వ్యవసాయము | చెడుతనము | హోము | జలప్రవాహము | కనాను |
| అరారాతు | ద్రాక్షారసము | స్థిరము | యాపెతు | కీలు |
| నిబంధన | బలిపీఠము | దహనబలి | సంతాపము | కృప |
| మార్గము | వర్షము | బలాత్కారము | పవిత్రము | కాకి |
| హృదయము | అంతము | తూములు | సువాసన | పోతులు |
| అపవిత్రము | నొచ్చుకొనుట | నాశనము | ఊటలు | ధనస్సు |
| పావురము | తరములు | వివాహము | మేఘము | తలంపు |
| చితిసారకపుమ్రాను | పర్వతములు | జీవరాసులు | నిందారహితుడు | ఓడ |
| జ్ఞాపకము | పెంటులు | ఆహారము | నీతిపరుడు | అరలు |